నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
ఆదివారం | అక్టోబర్ 01, 2023 | www.navatelangana.com

ఓటుహక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి తెలిపారు. చీఫ్ ఎలక్ట్రోల్ అధికారి సూచనల ప్రకారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో శనివారం స్వీప్ ఎలక్ట్రోల్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో మాట్లాడారు. ఫామ్ 6, 7 8, సి విజిల్ యాప్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిత్యానంద్, నల్లగొండ తాసిల్దార్ శ్రీనివాస్, స్వీప్ కోఆర్డినేటర్ అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



4న వెస్ట్‌జోన్ ప్రీరిపబ్లిక్ పరేడ్‌కు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపిక

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను నైపుణ్యాలు పెంచే దిశగా భారత ప్రభుత్వ క్రీడలు , యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపికకు సంబంధించిన ఎంజీయూ పరిధిలోని ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల నుంచి వాలంటీర్ల ఎంపిక ఈ నెల4న నిర్వహించనున్నట్టు ఎన్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పసుపుల మద్దిలేటి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు యూనివర్సిటీ లో నీ ఎన్ ఎస్ ఎస్ కా ర్యాలయంలో ఉదయం పది గంటలకు జరిగే ఎంపికకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్ఎస్ఎస్ గర్ల్స్ వాలంటీర్లు విధిగా హాజరుకావాలని పేర్కొన్నారు.ఎ ఈ ఎంపికలో రన్నింగ్ మార్చి పరేడ్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఇంగ్లీష్ హిందీ నాయకత్వ లక్షణాలు కల్చరల్ అంశాలలో ప్రతిభ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన ముగ్గురు బాలికలు వెస్ట్ జోన్ ప్రీ రిపబ్లిక్ పరేడ్ కు 2023 పంపించనున్నట్టు తెలిపారు. స్పెషల్ క్యాంప్ కు , వాలంటీర్లు చదివే కళాశాల ప్రిన్సిపాల్ తో బోనోఫైడ్ సర్టిఫికెట్ తో పాటు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారి ధ్రువీకరణ పత్రం , తల్లిదండ్రుల అనుమతి పత్రం తోపాటు హాజరు కావాలని కోరారు.

బీటీరోడ్డు ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం అజ్జిలాపురం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సింహ్మాపురం గ్రామంలో మట్టి రోడ్డు పూర్తిగా ధ్వంసమై కంకర తేలి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, వెంటనే బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ శనివారం బంజారాసంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు మెగావత్ చందునాయక్,సేవా సమాజ్ నిర్మాణ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.



గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ -దేవరకొండ

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శనివారం 'మన ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు' కార్యక్రమంలో భాగంగా దేవరకొండ మండలం పడమటిపల్లి,తాటికోల్ గ్రామలలో రూ.4.70కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన,ప్రారంభోత్సవం చేశారు.పడమటిపల్లిలో రూ.20లక్షల సీసీ రోడ్డు పనులకు,రూ.22లక్షలతో నిర్మించిన రైతు వేదికను, తాటికోల్ గ్రామంలో రూ.20లక్షల సీసీ రోడ్డు పనులకు,రూ.22లక్షలతో నిర్మించిన రైతు వేదికను,గొల్లపల్లి వద్ద రూ.3.20కోట్లతో బిటి రోడ్డు పనులకు,రూ.50లక్షల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ల నిర్మాణ పనులకు,రూ.10లక్షల ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు,రూ.5లక్షల మట్టిరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామలలో ఎమ్మెల్యే ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతుందన్నారు అంతకుముందు మండలంలోని వెంకటతండాలో రూ .2.34 కోట్లతో బీటీ రోడ్లపనులకు,పాత్ర తండాలో రూ .2 కోట్లతో బీటీ రోడ్ల పనులకు, కలకొండతండా వద్ద రూ .3.45 కోట్లతో చేపట్టనున్న బీటీరోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఎల్లారెడ్డి బాయ్ గ్రామంలో రూ. 19.20 లక్షలతో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంక్ ను ప్రారంభించారు.రూ.5లక్షలతో చేపడుతున్న ఎస్సీ కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మరుపాకుల అరుణ సురేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి,వైస్ఎంపీపీ చింతపల్లి సుభాష్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేశ్‌గౌడ్,ఎంపీటీసీలు పర్వతాలు,జూలూరు ఉత్తరమ్మ,బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బొడ్డు గోపాల్‌గౌడ్,ఉపసర్పంచ్ సామల రవి,పల్లా శ్రీకాంత్‌రెడ్డి,పల్స కటం గౌడ్,సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు నేనావత్ శ్రీను, వేముల రాజు,కొమ్ము రామస్వామి, యాదయ్య, గౌని సత్యనారాయణ,జూలూరు గిరిప్రసాద్,ముత్యని రవీందర్ రెడ్డి,ముతని రఘుమారెడ్డి,యాదయ్య,కాశిరెడ్డి రవీందర్‌రెడ్డి, జైహింద్‌రెడ్డి,రేపాని ఇద్దయ్య, శ్రీనివాస్‌రెడ్డి,బొడ్డు లక్ష్మయ్య, పాషా,బొడ్డుపల్లి కృష్ణ,సయ్యద్,మల్లేష్,మధు,తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఆశీర్వాదం తీసుకున్న కౌన్సిలర్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ముఖ్య అనుచరుడు నందికొండ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ (ఆర్.కె) జన్మదిన సందర్భంగా సూర్యాపేటలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి రామకృష్ణను శాలువాతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మంత్రి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎంపీపీ ప్రత్యేక సలహాదారుడు సుందర్‌రెడ్డి, ఈర్ల రామకృష్ణ యువసేన, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడలో...

అంగన్వాడీల భిక్షాటన

నవతెలంగాణ-మిర్యాలగూడ

మేమేమి గొంతెమ్మ కోరికలు కోరడమే...మా జీతాలు పెంచండి...మా పై పని భారం తగ్గించండి...మా సంఘాలను వెంటనే పిలిచి చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించండి...అంటూ అంగన్వాడీలు శనివారం భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఖమ్మం రోడ్డు మెయిన్ బజార్ కొండల బజార్ తిరిగి భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 20 రోజులుగా అంగన్వాడీల సమాజ చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. వెంటనే అంగన్వాడీ సంఘాలను పిలిచి ప్రభుత్వం చర్చలు జరిపి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన సందర్భంగా అంగన్వాడీలు వినతిపత్రం ఇద్దామనుకుంటే పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌లో ఉంచాలని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్ పార్వతి మల్లేశ్వరి, రాధా బాయ్, ప్రమీల, అరుణ, వరపట్ల వెంకన్న ప్రమీల సిహెచ్ సుచిత వజ్రమ్మ కే భాగ్యమ్మ లక్ష్మమ్మ, నాగమణి, నాగేశ్వరి, సత్యలక్ష్మి, ఎస్ కే సైదాబీ, బేగం తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ: అంగన్వాడీల సమస్యల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని. ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం అంగన్వాడీ ల 20 వ రోజు శనివారం సమ్మె లో బాగంగా దేవరకొండ ఐసీడీఎస్ కార్యాలయం ముందు పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలిపారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి జిల్లా అధ్యక్షులు రాధిక,ధనలక్ష్మి,జ్యోతి, శంతాబాయి, పద్మ, మహితసునంద, సువార్త, అరుణ, జయలక్ష్మి,నాగమణి, స్వప్న, లావణ్య, మానెమ్మా, వెంకటమ్మ, పద్మ ,విజయ, లక్ష్మి, అలివేలు,యాదమ్మ, పద్మ,శారద,తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ:అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగులు 20వ రోజు సమ్మెలో భాగంగా నిర్వహించిన వంటావార్పు కార్యక్రమానికి సంఘీభావం తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య,సీపీఐ మండల కార్యదర్శి ఆకుల రఘుమయ్య, అంగన్వాడీ ఉద్యోగులు శోభ, రజిత, నిర్మల, సువర్ణ, శోభారాణి, విఘ్నేశ్వరి, అనంత, విజయశ్రీ,రమాదేవి, ముత్తమ్మ, లక్ష్మి, తదితరులు, పాల్గొన్నారు.



మర్రిగూడలో..

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

- రూ.1400 కోట్లతో నల్లగొండ అభివృద్ధికి కృషి
- మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో చైర్మెన్ మందడి సైదిరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణ సుందరీకరణ కోసం 1400 కోట్ల రూపాయలను వెచ్చించి, పనులు పూర్తి చేయించి వాటి ప్రారంభోత్సవాలకు అక్టోబర్ 2న నల్గొండ పట్టణానికి వస్తున్న ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కు ప్రజలు, ప్రజా ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలపాలని, సభను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి కోరారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గత ఎన్నికల హామీల్లో భాగంగా నల్లగొండని దత్తత తీసుకుంటానని చెప్పి అందులో భాగంగా 1400 కోట్ల రూపాయలను వెచ్చించారని తెలిపారు. నల్లగొండ పట్టణంలో వివిధ పనులను చేపట్టామని దాదాపు పనులు పూర్తి కావచ్చుని వివరించారు. ఉదయ సముద్రం ఆధునీకరణ పనులు, ట్యాంక్ బండ్, తదితర పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అమృత్ 2.0 కింద 216 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని వీటితో దేవరకొండ రోడ్డు ప్రాంతంలో త్రాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం కానుందని తెలిపారు. ఇవే కాకుండా మరి కొన్ని అభివృద్ధి పనులకు, వార్డుల అభివృద్ధి కోసం 87 కోట్ల నిధులను ముఖ్యమంత్రి కెసిఆర్ కేటాయించారని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నల్లగొండ పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికృషి చేస్తున్నారని అన్నారు. 24 గంటలు అందుబాటులో ఉండి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతున్నారని తెలిపారు. సోమవారం నిర్వహించే ప్రగతి నివేదన సభను జయప్రదం చేయాలని కోరారు.

అధికారిని సరెండర్ చేయండి...

నీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ పలువురు కౌన్సిలర్లు ఫ్ల కార్డులు చూపుతూ నిరసన తెలిపారు. సమస్యలను పరిష్కారం చేయలేని మున్సిపల్ శాఖ ఈఈ రాములు, మాకు అవసరం లేదంటూ అధికారిని సరెండర్ చేయాలని డిమాండ్ చేశారు.

మురుగు కాలువలు తీయడానికే పనికొస్తారు...

నల్లగొండ పట్టణంలోని కౌన్సిలర్లు దేనికి పనికిరారని, కౌన్సిలర్లను అత్యంత హీనంగా చూస్తున్నారని, కేవలం మురుగు కాలువలు తీయడానికే పనికి వస్తారని 8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. వార్డులలో ఒక్క పని కూడా జరగడం లేదని, నిధులను కేటాయించుకోవడంలో కౌన్సిలర్లు పూర్తిగా విఫలమవుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిల్లి రామరాజు యాదవ్ కు కాంగ్రెస్, బిజెపి కౌన్సిలర్లు మద్దతు తెలిపారు.

ఆశాలకు 18 వేల ఫిక్స్ వేతనం అమలు చేయాలి



నల్లగొండలో...

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

వైద్య ఆరోగ్య శాఖలో ప్రజలకు అనేక రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్ కు 18 వేల ఫిక్స్ వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు యం.డి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆశా వర్కర్ల ఆరో రోజు సమ్మె సందర్భంగా తిప్పర్తి లో సెంటర్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గత 18 ఏండ్ల నుండి పనిచేస్తున్నారు. ఆశాలకు పని భారం తగ్గించాలని, జాబ్ చార్టును విడుదల చేయాలని, 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలి, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయిలు డబ్బులు వెంటనే చెల్లించాలి, 32 రకాల రిజిస్టర్స్ ను ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల నాయకులు మంత్రాల మంగమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు టి. పార్వతమ్మ పులమ్మ, విజయ, రాజేశ్వరి, పుష్పలత, దనమ్మ నిర్మల, పుష్ప, సైదమ్మ జ్యోతి, పుష్పలత, సువర్ణ, సునీత, రుద్రమ్మ వసంత, సుజాత, పద్మ, యల్లమ్మ, దుర్గా, రవేల, శైలజ, అరుణ, రమణ, బిక్షమమ్మ, రేణుకా, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి:ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు సమ్మెలో భాగంగా శనివారం తహసీల్దార్ కార్యాలయం నుండి నాంపల్లి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యంమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ కనీస వేతనం అమలు అయ్యేంతవరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాంపల్లి మండల ఉపాధ్యక్షురాలు ఏద్దుల కవిత, మండల ప్రధాన కార్యదర్శి మెగావత్ సునీత, జిల్లా కమిటీ సభ్యురాలు కోరే లలిత, మమత, అరుణ, సునీత, శోభ, యాదమ్మ, అనిత, జ్యోతి, విజయలక్ష్మి, నీలిమ, రజిత, రాధిక, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర :ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలనిప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య అన్నారు ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మె ఆరవరోజుకు చేరింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకటమ్మ జయమ్మ కృష్ణవేణి,మరియమ్మశోభారాణి, జ్యోతి, గౌస్య సక్కుబాయి,లక్ష్మమ్మ, నాగమణి, రాణి, పద్మసంపూర్ణ, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల: దామరచర్లలోని రాష్ట్ర రహదారిపై ఆశాలు మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి, సీఐటీయూ మండల కన్వీనర్ బైరం దయానంద్, ఆశావర్కర్స్ జిల్లా కమిటీ సభ్యులు జయమ్మ, ఆశావర్కర్లు ఇందిరా,పద్మ కవిత, శారద, ఉమా తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ:ఆశాలకు నెలకు రూ.18 వేల వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్లా వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవరకొండ ఆర్డీఓ కార్యాలయం ముందు6 వ.రోజు ఆర్డీవో కార్యాలయం సమ్మె లో భాగంగా నిరసన ర్యాలీ నిర్వహించారు.స్థానిక బస్టాండ్ సమీపంలో మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు నాగటి నాగరాజు, రైతు సంఘం జిల్లా నాయకులు బిజిలి లింగయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు శైలు, చిట్టి, విమల, విజయ, లలిత, అంజమ్మ మంజుల, వెంకటమ్మకళావతి పాల్గొన్నారు.



మర్రిగూడలో...

మర్రిగూడ:అంగన్వాడీఉద్యోగులు, ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మర్రిగూడ మండల కేంద్రంలో 20 రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు,ఆరు రోజులుగా ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.వీరి డిమాండ్లు చాలా చిన్నవని ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల ప్రజాధనం వృధా చేస్తున్న ప్రభుత్వానికి వీళ్ళ డిమాండ్లను నెరవేర్చడం పెద్ద కష్టం కాదన్నారు.అంతకుముందు సమ్మెకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య సంఘీభావం తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడీ ఉద్యోగులు, ఆశా వర్కర్లు, బీజేపీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి మేతరి యాదయ్య, మాజీ ఎంపిటిసి వెంకటం పేట బాలయ్య, రవీందర్ రావు, జమ్ముల వెంకటేష్, తదితరులు, పాల్గొన్నారు.

వక్ఫ్‌షాపింగ్ కాంప్లెక్స్ స్వాధీనం

అద్దెలు వక్ఫ్‌బోర్డుకు చెల్లించాల్సిందే

- వక్ఫ్ ఆస్తుల సమగ్ర విచారణ నివేదిక బోర్డుకు సమర్పిస్తాం
- వక్ఫ్ బోర్డ్ ఓఎస్డి మహమ్మద్ సాదత్



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని వక్ఫ్ ఆస్తులను వక్ఫ్ బోర్డు సిఇఓ ఆదేశానుసారం స్వాధీనం చేసుకుంటున్నట్లు బోర్డు ఓఎస్డి మహమ్మద్ సాదత్ తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ఇస్లాంపుర (చోట ఆశరా?నా) షాపింగ్ కాంప్లెక్స్, కుండల బజార్ లోని (బడా ఆషుర్ ఖానా) వక్ఫ్ షాపింగ్ కాంప్లెక్స్ లోని ప్రతి షాపుకు బోర్డు అధికారులు వెళ్లి షాపులలో కిరాయిదారులకు ఎంతకాలం నుంచి షాపులో కిరాయికి ఉంటున్నారు, ప్రతినెల షాపు కిరాయి ఎంత..? ఎంత చెల్లిస్తున్నారు..? మీ షాపు కరెంటు మీటర్ ఎవరి పేరు మీద ఉన్నది.. బిల్లు, కిరాయి ఎవరికి చెల్లిస్తున్నారు, రసీదు తదితర జిరాక్స్ కాపీలను సమగ్ర వివరాలను బోర్డు అధికారులు సేకరించి రికార్డు చేశారు. వక్ఫ్ షాపింగ్ కాంప్లెక్స్ లోని ప్రతి షాపు కిరాయి ఇకనుంచి బోర్డు అధికారికే చెల్లించాలని వారు సూచించారు. షాపుల కిరాయి విషయంలో బోర్డు అధికారి తప్ప ఇతరులకు జోక్యం ఉండదన్నారు. ఈ విషయంపై ఓఎస్డి సదత్ విలేకరులతో మాట్లాడుతూ కాంప్లెక్స్ షాపుల నిర్వహణ అద్దే బకాయిలలో అవక తవకలు జరిగినట్లు బోర్డుకు ఫిర్యాదు అందడంతో 2022 ఆగస్టు నెలలో విచారణ జరిపి మూడు రోజుల్లోగా అద్దె బకాయిల సంబంధించిన వివరాలు, రసీదు బుక్ షాపుల నిర్వహణ రికార్డులను సమర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. సంబంధిత నిర్వాహకులు ఒక నెల లోగా రికార్డు సమర్పిస్తామని గడవు తీసుకోవడం జరిగిందన్నారు. నేటి వరకు షాపుల అద్దె బకాయిలు తదితర వివరాల సంబంధించిన ఎలాంటి రికార్డు, రసీదు బుక్ లు, బ్యాంకు అకౌంట్స్, డాక్యుమెంట్స్, తదితర వివరాలు ఏవి సమర్పించలేదన్నారు. వక్ఫ్ బోర్డు సీఈవో ఆదేశానుసారం సమగ్ర విచారణ జరుపుతున్నామని నివేదికను సీఈఓ కు అందజేస్తామన్నారు. షాపులను స్వాధీనం చేసుకున్నామని, ఇకనుంచి వక్ఫ్ బోర్డు పర్యవేక్షణలో షాపుల నిర్వహణ ఉంటుందన్నారు. ఎప్పటి నుండో తక్కువ అద్దెలపై ఉంటున్నారన్న విషయాన్ని నివేదిక సిఇఓకు సమర్పిస్తామని తెలిపారు. దుకాణాలకు తిరిగి టెండర్ విషయం బోర్డు పరిశీలిస్తుందని తెలిపారు. ఆయన వెంట వక్ఫ్ బోర్డు ఆడిట్ ఇన్స్పెక్టర్ షేక్ మహిమూద్, సర్వేయర్ సుజాత్ అలీ ఖాన్, రెంట్ కలెక్టర్ జానీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యామ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండలంలోని గ్రామాలలో ప్రజలకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పించాలన్నదే తన లక్ష్యం అని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు . శనివారం మండలంలోని రత్తిపల్లి , పులిపల్పుల , గంగోరి గూడెం , గుండ్లోరి గూడెం , ఊకోండి , సింగారం గ్రామంలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీసినదంటే బిఆర్ఎస్ పాలనలోనేనని అన్నారు . స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ , బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి , ఎంపీడీవో భాస్కర్ , ఎంపీఓ సుమలత , పంచాయతీరాజ్ డిఇ రఘుపతి , ఎంపీటీసీలు పోలగోని విజయలక్ష్మి సైదులు గౌడ్ , బొలుగురి లింగయ్య , రత్తిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు సివర్ల వెంకన్న , నేరటి మల్లేష్ , తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జామినేషన్స్ కోఆర్డినేటర్‌గా డాక్టర్ భిక్షమయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎగ్జామినేషన్స్ కోఆర్డినేటర్ గా డాక్టర్ బిక్షమయ్య ను .నియమిస్తూ. శనివారం రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు ఉత్తర్వులు జారీచేశారు. ఒక ఏడాది కాలం పాటు కోఆర్డినేటర్ గా డాక్టర్ బిక్షమయ్య సేవలందించనున్నారు.



స్వామినాథన్‌కు శ్రద్ధాంజలి ఘటించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

వ్యవసాయ రంగం రైతుఅభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన వారు, హరిత విప్లవ పితామహుడు డా, ఎం.ఎస్.స్వామినాధన్ అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు.చిట్యాల మండల కేంద్రంలో శనివారం ఆ పార్టీ, రైతు సంఘం మండల కమిటీ ల ఆధ్వర్యంలో స్వామినాథన్ సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో స్వామినాథన్ కమిటీ నివేదిక ద్వారా వ్యవసాయ, రైతు సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు లభించాయని చెప్పారు.ఆహార ఉత్పత్తులు పెరుగుతుండటంతో పాటు కరువు, ఆకలి చావులు నియంత్రించే చర్యలు తీసుకోబడ్డాయఅన్నారు.దేశంలో స్వామి నాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేయడమే ప్రభుత్వం వారికి ఇచ్చే నిజమైన నివాళి అని చెప్పారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, మండల అధ్యక్షులు లడే రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు సుర్కంటి బుచ్చి రెడ్డి, దేశబోయిన లింగస్వామి, కత్తుల యాదయ్య, బొడ్డు బాబురావు, జిట్ట స్వామి, రమాదేవి,నజీరొద్దీన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ఆలోపు కనీస వేతనం 26,000 అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెం పల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం నల్లగొండ సిడిపిఓ ఆఫీస్ ముందు అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని 20వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుటి , రిటైర్మెంట్ బెనిఫిట్ , పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల జేఏసీ చేస్తున్న పోరాటాలకు ప్రభుత్వం భయపడిందని మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ ఉద్యోగులను బెదిరింపులకు పాల్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయలక్ష్మి, నల్లగొండ ప్రాజెక్టు నాయకురాలు సిహెచ్. నాగమణి, పద్మశ్రీ ,పి. ప్రమీల, పార్వతి, జ్యోతి, సముద్రమ్మ ,మణిరూప, రత్నమాల, ప్రకృతాంబ, సునంద లక్ష్మమ్మ భారతి,యాదమ్మ, కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు కాంగ్రెస్, బీఎస్పీ పార్టీల మద్దతు

తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం 20 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, నల్గొండ మండల జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకూరి రమేష్, బిఎస్పి జిల్లా నాయకులు కొల్లోజు వినోద్ చారి నియోజకవర్గ అధ్యక్షులు దున్న లింగస్వామి అన్నారు. శనివారం ఐసిడిఎస్ ఆఫీసు ఎదుట జరుగుతున్న అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె శిబిరానికి హాజరై వారు సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు యువజన కాంగ్రెస్ నాయకులు జూలకంటి ధనలక్ష్మి శ్రీనివాస్, గోగుల రాములమ్మ, గడిగా హిమబిందు, చిన్నాల అలివేలు జానయ్య బోగరి ఆనంద్, బొజ్జ శంకర్, అమీనా సమ్మద్, అమీషా, పరిహాన్, కలిల్,కర్నాటి కరుణాకర్ రెడ్డి,ఏర్పుల తర్మిని, వేణుగోపాలరెడ్డి,గాలి నాగరాజు, అంబర్ల శ్రీనివాస్,మామిడి కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న ఎస్సి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు, రూ. 10 లక్షల సిసి రోడ్ల నిర్మాణ పనులకు .ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్, ఎంపీటీసీ పావని కుమారస్వామి, వార్డు సభ్యులు రాజు, నాయకులు సుధాకర్ రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
ఆదివారం | అక్టోబర్ 01. 2023 | www.navatelangana.com

సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-చిలుకూరు

సహకార సంఘాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.శనివారం మండలంలోని బేతవోలు సహకార సంఘంపరిధిలోని అచార్లగూడెం గ్రామంలో రైతుల సౌకర్యార్థం ఎరువుల గోదాం..2.10 కోట్ల వ్యయంతో నిర్మించిన గోదామును ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.బేతవోలు పీఏసీఎస్ చైర్మెన్ భాష్యం సైదులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కొండా సైదయ్య, తాళ్లూరు శ్రీను,అక్కినపల్లి జానకిరామాచారి, సంఘం సీఈవో ఎస్కే పాషా తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు లక్ష్యసాధన కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన కోసం కృషి చేసినట్టయితే భవిష్యత్‌లో వారి జీవితం ఆనందమయంగా ఉంటుందని, అంతేగాకుండా సమాజానికి సేవ చేసిన వారు అవుతారని ప్రియదర్శిని కళాశాలల కరస్పాండెంట్ హాస్య శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.శనివారం కళాశాలలో జరిగిన డిగ్రీ జూనియర్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్‌డేలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.దేశంలో ప్రతి మహానేయుడివెనుక ఒక లక్ష సాధన ఉంటుందని, ప్రపంచానికే జ్ఞానం అందించిన చరిత్ర భారతదేశానికి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మట్టపల్లి రవీందర్,సీహెచ్.బాలు, పిల్లలమర్రి శ్రీనివాస్,అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





లంపిస్కిన్ వ్యాధి వ్యాక్సినేషన్ పూర్తి చేయాలి

- జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాసరావు

నవతెలంగాణ-తుంగతుర్తి

పశువులలో వచ్చే లంపి స్కిన్ వ్యాధి వ్యాక్సినేషన్ త్వరగా పూర్తి చేయాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ప్రాంతీయ పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు . అనంతరం మాట్లాడుతూ వైట్ క్యాటిల్‌లో వచ్చే లింపిడిసీజ్ ప్రమాదకరమైందన్నారు.ఈ వ్యాధికి వ్యాక్సినేషన్ ముందుగా వేయకపోతే పశువులు మరణించే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు. పశు పోషకులకు ఈ వ్యాధి గురించి అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ప్రాంతీయ పశు వైద్యాధికారి డాక్టర్ భయగాని రవి ప్రసాద్ గౌడ్ సిబ్బంది సుష్మ ,బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు..



రోగులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు.శనివారం తుంగతుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యశాలలో అందిసుత్ను సేవలు, పారిశుధ్యం గురించి సంతృప్తి వ్యక్తం చేశారు.అతి త్వరలో పూర్తిస్థాయిలో వైద్యుల నియామకం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డీఎంహెచ్ఓ డాక్టర్ హర్షవర్ధన్, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, తుంగతుర్తి వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ నిర్మల్‌కుమార్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పల్లె దవాఖాన పనుల పరిశీలన

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని యాతవాకిళ్ళలో జరుగుతున్న పల్లె దవాఖానపనులను శనివారం సర్పంచ్ కోలహలం లక్ష్మీనర్సింహారాజు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు కోలాహలం కృష్ణంరాజు,మచ్చ వెంకటేశ్వర్లు,ఎల్లావుల నాగయ్య యాదవ్, కాటాలో లింగరాజు, బైరి నాగయ్య,కొత్తూరు వెంకన్న,కుక్కల రమణ,సైదులు, పాతకోటి నాగయ్య, గొట్టం ప్రకాష్కు,ర్రి కాశయ్య, పులి లచ్చయ్య, వెంకట్రాజు ,లక్ష్మణ రాజు, బైరి నరేష్ ,రాళ్ల బండి నాగరాజు పాల్గొన్నారు.



రుణమాఫీ అందరికీ అమలు చేయాలి

నవతెలంగాణ-మఠంపల్లి

బ్యాంకులలో రుణం ఉన్నప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు భూక్యాపాండునాయక్,మండల కార్యదర్శి మాలోత్ బాలునాయక్ డిమాండ్ చేశారు.రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం తహసీల్దార్‌కు వినతిపత్రం ందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం సెప్టెంబర్ 15 నాటికి ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తానని చెప్పిన నేటికి ఒక్కో బ్యాంకులో 500 మంది రైతులు రుణమాఫీ రాని పరిస్థితి నెలకొందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సయాద్ రన్‌మియా, పొడి చెట్టి రాము, రైతులు బి లచ్చిరాం నాయక్ ,బి సోమల నాయక్, శ్రీనునాయక్, కెసిఆనాయక్ , రాము తదితరులు పాల్గొన్నారు.

సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని పీఏసీఎస్ చైర్మెన్ నంబూరు సూర్యం అన్నారు. శనివారం మండల పరిధిలోని కాపుగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సర్వ సభ్య సమావేశం అధ్యక్షులు నంబూరి సూర్యం అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సమావేశములో భాగంగా సంఘం అర్ధ వార్షిక పద్దులపై చర్చి ంచారు.అదేవిధంగా రైతుల ఉపయోగార్థం నిర్మిస్తున్న ధాన్యపు నిల్వచేయు 1000 మెట్రిక్ టన్నుల గోదాంనిర్మాణ పనులు ఎంత వరకు జరిగాయో వివరించారు. అనంతరం రుణమాఫీ వచ్చిన రైతులకు రుణమాఫీ పొందిన పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు నల్లూరిరమేష్,



ముత్తవరపువీరయ్య, గుండెబోయిన వీరబాబు , మల్లెల రోశయ్య , ఏజండ్ల సులోచన ,జిల్లా వెంకటేశ్వర్లు, మల్లెల ఆదినారాయణ, పోలంపల్లి అచ్చమ్మ బాలెబోయిన వెంకటేశ్వర్లు,మార్తి, లక్ష్మీనర్సయ్య, రైతులు ఉన్నం హనుమంతరావు,వీరబాబు, రాజు,బాబురావు సంఘ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అక్టోబర్ 4న సూర్యాపేటలోని పబ్లిక్ క్లబ్ వద్ద జరగనున్న గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని గౌడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని నాగులపహాడ్ గ్రామంలో ఆ సంఘం మండల అధ్యక్షులు బోడ పరుశరాములు గౌడ్ అధ్యక్షతన సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దొంతూరి సోమన్న, శిగ జానయ్య, నియోజకవర్గ అధ్యక్షులు మండాది శ్రీనివాస్, నాయకులు పురుషోత్తం, మట్టయ్య, మట్టయ్య, కృష్ణయ్య, సైదులు, సర్వయ్య కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ క్రీడలొద్దు..శారీరక క్రీడలే ముద్దు

నవతెలంగాణ-సూర్యాపేట

అవసరానికి మించి వాడుతున్న మొబైల్‌తో అని అనర్థాలే అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.శనివారం స్థానిక ఎన్టీఆర్ పార్కులో మొబైల్ గేమ్‌లో మునిగి పోయిన బీటెక్ విద్యార్థులను గమనించిన మంత్రి వారికి తనదైన శైలిలో సరదాగా క్లాస్ పీకారు.ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు కోసం అధికారులతో ఎన్టీఆర్ పార్క్ కు వెళ్ళిన మంత్రికి కాలేజీ బ్యాగులు పక్కన పడేసి, నాలుగు వైపులా కూర్చొని మొబైల్లో గేమ్ ఆడుతూ సెల్ ఫోన్‌లో నిమగ్నమైన బీటెక్ యువకులు తారసపడ్డారు.వారిని గమనించిన మంత్రి ఆరా తీయగా, కాలేజీకి వెళ్లకుండా పార్కులో కూర్చుని సెల్‌ఫోన్‌లో టైంపాస్ చేస్తున్నారనే విషయం తెలిసింది.దీంతో వారికి తనదైన శైలిలో సరదాగా క్లాస్ పీకిన మంత్రి, సెల్ఫోన్ వల్ల జరిగే అనర్థాలను వివరించారు. మీరు చేసే చర్యలు తల్లిదండ్రులను మోసం చేసే విధంగా ఉన్నాయన్నారు. మరోసారి ఇలా చేయకుండా చక్కగా



చదువుకొని ఉద్యోగం సంపాదించాలని కోరారు.

రైతులకు న్యాయమైన సేవలందించడమే సహకారసంఘాల లక్ష్యం



నవతెలంగాణ-నేరేడుచర్ల

రైతులకు న్యాయమైన సేవలందించడమే సహకార సంఘాల లక్ష్యమని పెంచికల్ దిన్న వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ శాఖమూరి శ్రీకాంత్ అన్నారు.శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రైతులను ఉద్దేశించి చైర్మెన్ మాట్లాడారు.సహకార సంఘాలను బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ కూడా ఇచ్చిందని, రైతులకు వచ్చిన రుణమాఫీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2016 నుండి సహకార సంఘంలో పరిధిలో ఎల్‌టీలోన్ సౌకర్యం లేదని, ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో అది నెరవేర్చామన్నారు.పాత బకాయిలు మొత్తం రికవరీ చేశామన్నారు.ప్రస్తుతం 80 లక్షల రూపాయలు రైతులు ఎల్‌టీలోన్ పొందే అవకాశం ఉందన్నారు.ప్రస్తుత తరుణంలో రుణ మాఫీలు కాకుండా రూ.20 లక్షల వరకు నూతనంగా క్రాఫ్‌లోను ఇచ్చా మన్నారు.అలాగే గొర్రెలు, బర్రెలు, ట్రాక్టర్లు, కోతమిషన్లకు సంబంధించి దీర్ఘకాలిక రుణాలు కూడా సహకారసంఘాల ద్వారా అతి తక్కువ వడ్డీలతో తీసుకొని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మెన్ డైరెక్టర్లు లలిత, హరీష్, శ్రీధర్, ఉపసర్పంచ్ వెంకటి, రైతులు మురళి, తాళ్లూరి శ్రీనివాస్, పెద్ద నరసయ్య, చిన్న సోములు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలయ్యే వరకు పోరాటం ఆగదు

నవతెలంగాణ-కోదాడరూరల్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పరిష్కరించేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ డిమాండ్ చేశారు.పట్టణంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద మూడవరోజు మధ్యాహ్న భోజన కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొని మాట్లాడారు.అనంతరం సమ్మెకు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన



గరిడేపల్లిలో..

కార్మికులు నర్సింగోజు గీత, గురజాల తిరుపతమ్మ, సుంకర అన్నపూర్ణమ్మ, నారాయణమ్మ, ధనలక్ష్మి, పుష్ప, కళావతి, శారద, మాణిక్యం, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నాగారపు పాండు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను డిమాండ్ చేశారు. హుజూర్ నగర్‌లో సీఐటీయూ అను బంధ సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా చేపట్టిన రిలే దీక్షలను వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు పల్లె వెంకటరెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్గి బ్రహ్మం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల మురళి, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి ,కెవిపిఎస్ జిల్లా నాయకులు తుమ్మకొమ్మయోన, జీఎం.పిఎస్ జిల్లా నాయకులు పాశం వెంకట్ నారాయణ, రేపాకుల వీరస్వామి, ఫంగకృష్ణ ,పంగ వెంకటి , రేపాకుల వెంకన్న , కార్మికులు ఎల్లాల సూరమ్మ ,పిల్లుట్ల లక్ష్మి, జక్కుల నాగమణి, సత్యవతి , విశాలాంధ్ర ,లక్ష్మి, వరలక్ష్మి, లక్ష్మి, పద్మ, సామ్రాజ్యం ,వెంకటమ్మ ,వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు యాకుబ్ డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో ఎంఈఓ కార్యాలయం ముందు శనివారం మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన 2022 మార్చి 15వ తేదీన సీఎం కేసీఆర్ రూ.2 వేల వేతనం పెంచుతానని హామీ ఇచ్చి నేటికి అమలు చేయకపోవటం బాధాకర్మన్నారు. జీవో నెంబర్ 8 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ఏజెన్సీలకి గ్యాస్ అప్లై చేయాలని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో



హుజూర్‌నగర్‌లో..

నాగమణి, పిండం పద్మ, అంజయ్య, విజయ, నాగమణి, రాజ్యం, సురబమ్మ స్వరూప, వెంకటయ్య, నిర్మల పాల్గొన్నారు.

మునగాల : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ముందు కార్మికులు సమ్మె



మునగాలలో..

నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షురాలు ధనమ్మ, కార్యదర్శి బచ్చలకూరమంగమ్మ, కె.సరోజన,నాగమ్మ, లింగమ్మ, బొందమ్మ, ఎల్. సరోజన,నరసమ్మ,కె. ప్రమీల, ధనలక్ష్మి, బి.స రోజన,మనీ, డి. లక్ష్మి, అ రుణ, ఖాజాబీ, పాల్గొన్నారు.

సొంతింటి కలలు సహకారం

- మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఆస్తులు లేకపోయినా సొంతంగా ఇండ్లు ఉండాలనేది ప్రతి పేదవాడి కల. 75 ఏండ్ల స్వాతంత్ర్య భారతంలో వారి కలలను నెరవేర్చిన పాలకులు ఎవరూ లేరు.. కనీస ప్రయత్నాలు కూడా చేయలేదు.ఎన్నో దశాబ్దాల ఎదురుచూపుల అనంతరం ప్రభుత్వం తమ సొంతింటి కలను సహకారం చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట కలెక్టరేట్‌లో గృహలక్ష్మీ పథకానికి సంబంధించి మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తోడబుట్టిన అన్నలా ఆలోచించి తమ కలను నెరవేర్చిన జగదీశన్నకు రుణ పడి ఉంటామని అంటూ సంబురాలు చేసుకున్నారు. మహిళలు అభిమానంతో పూలవర్షంతో ముంచెత్తారు. పత్రాలు అందుకున్న మహిళలు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సూర్యాపేట నియోజకవర్గంలోని ఆత్మకూర్, చివ్వెంల, సూర్యాపేట రూరల్ మండలాలకు సంబంధించి సుమారు 1500 మంది మహిళలకు గృహలక్ష్మీ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు, సి.ఈ. ఓ సురేష్ కుమార్, జడ్పీటీసీ జీడీ బిక్షం, సంజీవ్ నాయక్, ఎంపీపీ లు రవీందర్ రెడ్డి, బేబీ కుమారి, ఎంపీడీఓలు, ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



ఫొటోగ్రఫీలో రాణించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఫొటోగ్రఫీలో ప్రతి ఒక్కరు రాణించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కూకుంట్ల లాలు అన్నారు. శనివారం పట్టణంలో అక్టోబర్ 6 నుండి 8 వరకు హైదరాబాద్ కేటీఆర్ కన్వెన్షన్‌హాలులో జరిగే ఫొటోఎక్స్పో పోస్టర్‌ను అవిష్కరించి ఆయన మాట్లాడారు.ఫొటోగ్రాఫర్‌ను ప్రభుత్వం అన్నివిధాలుగానూ ఆదుకోవాలన్నారు.సమాజంలో పెరుగుతున్న టెక్నాలజీతో పోటీపడుతూ ఫొటోగ్రాఫర్లు కొత్తదనం నేర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి, మండల అధ్యక్షులు పిల్లుట్ల వెంకట్, ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, అమర్నాథ్ శ్రీను, కోటేశ్వరరావు, వర్మ, హామధ్, రమేష్, కృష్ణమూర్తి, న్యూ జెమినీ, ఉపేందర్, మదర్, సైదా వేణు, వంశీ, తదితరులు పాల్గొన్నారు.



టీబీవ్యాధిపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్లు ఝాన్సి, ప్రియాంకల ఆధ్వర్యంలో టీబీవ్యాధిపై అవగాహన కల్పించారు.ప్రభుత్వాస్పత్రుల్లో ఉచితంగా కఫం పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కఫ పరీక్షలో టీబీ నిర్ధారణ అయితే ఆరు నెలల పాటు మందులు ఉచితంగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సలిగంటి అరవిందు, జాని పాల్గొన్నారు.

ఆరోపణలపై ఎమ్మెల్యే స్పందించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

తన ఇంటిని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అద్దెకు తీసుకుని కబ్జా చేశాడని వెంకట్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలపై ఎమ్మెల్యే స్పందించాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేస్తూ శనివారం ఓ ప్రకటనలో కోరారు.ఎమ్మెల్యే స్థాయి ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తి పైన కబ్జాదారుడని ఆరోపణలు రావడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.పైగా ఎమ్మెల్యే తనను చంపేస్తానని బెదిరిస్తున్నాడని ఇంటి యజమాని బహిరంగంగా ఫిర్యాదు చేస్తుండడం ఆశ్చర్యం కలిగిస్తున్నదన్నారు. అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో, గంజాయి, వైన్స్, మైన్స్ మాఫియా లంటూ గతంలో తనపై, తన అనుచరులపై ఆరోపణలు వచ్చినప్పుడల్లా అవి తన రాజకీయ ప్రత్యర్థులు చేస్తున్న తప్పుడు ఆరోపణలని ఎమ్మెల్యే చెప్పాడని గుర్తు చేశారు.రాబోయే ఎన్నికల్లో బొల్లంకు ఓటమి తప్పదని హెచ్చరించారు.

టైర్ పేలి వ్యక్తి మృతి

నవతెలంగాణ-తుంగతుర్తి

పంచర్ చేసిన టైర్‌లో గాలి పెడుతుండగా ఒత్తిడితో టైరు పేలి అందులో ఉన్న ఇనుప డిస్క్ తలకు బలంగా తగలడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..నేరేడుచర్ల మండలం పెంచికలదిన్నె గ్రామానికి చెందిన షేక్ సైదా(45) 15 ఏండ్ల కింద తన అత్తగారు గ్రామమైన తుంగతుర్తికి వచ్చి స్థిర నివాసం ఏర్పరచుకొని పంచర్ గాలి మిషన్ నడుపుతున్నాడు ట్రాక్టర్ టైర్ పంచర్ కావడంతో దాన్ని రిపేర్ చేసి అందులో గాలి పెడుతుండగా ప్రమాదవశాత్తు టైరు పేలి అందులో ఉన్న ఇనుప డిస్క్ పైకి లేచి తలకు తగిలి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు.



లక్ష్మయ్యకు సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి

జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యునిగా నియామకమైన తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని 14 వార్డుకు చెందిన తిరుమలగిరి మున్సిపల్ ఉపాధ్యక్షులు కందుకూరు లక్ష్మయ్యను శనివారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు బీఆర్ఎస్ యూత్ నాయకులు ఘనంగా సన్మానించారు.వంగపల్లి నర్సయ్య ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సన్మానకార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్ మాట్లాడారు.బీఆర్ఎస్‌లో కిందిస్థాయి కార్యకర్తలకు నాయకులకు తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ పార్టీలో తగిన గుర్తింపునిస్తూ ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.పార్టీలో నిజాయితీగా నిస్వార్థంగా పనిచేసిన కందుకూరి లక్ష్మయ్యకు సూర్యాపేట జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యునిగా నియమించిన ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు అనంతరం సన్మాన గ్రహీత కందుకూరు లక్ష్మయ్య మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ విభాగం కమిటీ సభ్యునిగా నియమించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌కు తాను రుణపడి ఉంటానన్నారు.అనంతరం ఆయన్ను యూత్ నాయకులు ఫతేపురం సుధాకర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ తిరుమలగిరి మున్సిపల్ శాఖ అధ్యక్షులు తిరుమణి యాదగిరి 14వ వార్డు అధ్యక్షుడు సందీప్ నేత యూత్ నాయకులు ఫత్తేపురం సుధాకర్, కందుకూరి విష్ణు,ఈశ్వర్,ఫత్తేపురం చందు, జీడీదాసు, కందుకూరి అంజయ్య. రోశయ్య.. భాస్కర్ అరుణ్ సాయి రణధీర్ వినయ్. రాజేష్ పరశు రాములు సురేందర్ నరేష్,ఆది పాల్గొన్నారు.

ఎర్రవరం దేవాలయానికి 10 క్వింటాళ్ల బియ్యం అందజేత

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఎర్రవరం గ్రామంలో ఉన్న నరసింహ స్వామి దేవాలయంలో భక్తుల నిత్యాన్నదానం కోసం హుజూర్నగర్ 18వ వార్డు కౌన్సిలర్ కుంట ఉపేంద్ర సైదులు శనివారం 10 క్వింటాళ్ల బియ్యాన్ని దానం చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు కుంట సైదులు మాట్లాడుతూ అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని దేవాలయానికి వచ్చే భక్తులకుఇబ్బందులు లేకుండా నిత్యఅన్నదానం కార్యక్రమం సక్రమంగా జరగాలని ఆలోచనతో దానం చేసినట్టు తెలిపారు.



కాంగ్రెస్ మండలఅధ్యక్షునికి పరామర్శ

నవతెలంగాణ-తిరుమలగిరి

కాలు గాయంతో శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్‌నుమాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి శనివారం పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగాఢ అనురాధ కిషన్‌రావు, పీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైరు శైలేందర్‌గౌడ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తుంగతుర్తి నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మెన్ మొహమ్మద్ హఫీజ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, మండల నాయకులు పాల్గొన్నారు.



ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ-అర్వపల్లి

పంచాయత్ రాజ్ శాఖలోని టెక్నికల్ వ్యవస్థలో 13ఏండ్లుగా పని చేస్తున్న 32 మంది జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లకు, గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న 1619 మంది ఈ పంచాయతీ,ఆరీజీఎస్ఏ కంప్యూటర్ ఆపరేటర్లకు పే స్కేల్, జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని సూర్యాపేట జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శనివారం మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పనిచేస్తున్న జిల్లా ప్రాజెక్ట్ మేనజర్లకు పే స్కేల్ అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్‌అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మహిళా ఉద్యోగులందరికి వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని కోరారు.ఉద్యోగులందరికి ఆరోగ్యబీమా కల్పించి, ఆరోగ్య భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్ని వసతులను, సహకారాన్ని ఈ పంచాయతీ ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈ పంచాయతీ ఆపరేటర్ సంఘం జిల్లా అధ్యక్షుడు వి.భిక్షం, ప్రధాన కార్యదర్శి ఏలేశ్వర రావు, శేషు, చింతల సురేష్, సైదయ్య, మహేష్, సందీప్ రెహమాన్ కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐసీడీఎస్ పీడీ జ్యోతిపద్మ ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ ఒకటిన ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం-2023 వేడుకలు నిర్వహించటం జరుగుతుందని, వేడుకలకు జిల్లా లో వున్నా వయో వృద్ధుల సంక్షేమ సంఘాలు, వయో వృద్ధులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ సునీత

నవతెలంగాణ- ఆలేరుటౌన్

అలేరు పట్టణంలో ఒకటో వార్డు బి ఆర్ఎస్ యూత్ అధ్యక్షులు యేలుగల వంశీ తాత, యేలుగల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ ,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శనివారం వారి కుటుంబానికి పరామర్శించారు.ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వస్పరి. శంకరయ్య వైస్ చైర్మన్ పోరెడ్డి. శ్రీనివాస్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి .శంకరయ్య,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్,జిల్లా గ్రంధాలయల, డైరెక్టర్ బాలస్వామి,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్ , కటకం. మల్లేష్ ,దయ్యాల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

67వ జిల్లా స్థాయి పాఠశాలల క్రీడోత్సవాల ముగింపు

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ - భువనగిరి

67వ జిల్లా స్థాయి పాఠశాలల క్రీడోత్సవాల ముగింపు వేడుకల్లో పాల్గొని క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ప్రదానం చేశారు . అనంతరం ఆయనమాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని విద్యతో పాటు క్రీడలు చాలా ముఖ్యమని అన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో లో కూడా చక్కని ప్రతిభ కనబరచాలని అన్నారు. జిల్లా గ్రాంథాలయల సంస్థల చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ క్రీడల పట్ల విద్యార్థులకు ఆసక్తి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ లు నాతి కృష్ణ మూర్తి, గోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు నడుంబిగించాలి

- ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మహిళల హక్కుల కొరకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి అన్నారు.మహిళా హక్కులకు రక్షణ, భరోసా, భద్రత కల్పించాలని కోరుతూ శనివారం జీప్ జాత భువనగిరి నుండి ప్రారంభమై ఆలేరు కాటమయ్య నగర్ కు జీపు జాత వచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76ఏండ్లు దాటిన మహిళలపై హింస , లైంగిక దాడులు పెరుగుతున్నాయన్నారు.. దేశవ్యాప్తంగా మహిళలపై, బాలికలపై జరుగుతున్న దాడుల కారణంగా వారి మనుగడనే ప్రశ్నార్థకంగా మారిందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశం పురోగతి సాధిస్తున్నప్పటికీ మహిళల పరిస్థితులు నానాటికి దిగజారుతున్నాయన్నారు. మహిళా మహిళల హక్కుల పరిరక్షణ కోసంఅక్టోబర్ 5వ తేదిన ఢిల్లీలో జరిగే ప్రదర్శనను జయప్రదం చేయడానికి మహిళలందరూ ముందు ఉండాలన్నారు. రోజువారి జీవిత అవసరాల కోసం మహిళలు సమాన హక్కుల కోసం ఉద్యమాలు నడపడంలో ముందుంటారని అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, కోటి సభ్యత్వంతో 26 రాష్ట్రాలకు విస్తరించిందన్నారు.స్త్రీల ఆహార ఉపాధి విద్యా వైద్య హక్కుల కోసం సురక్షిత వాతావరణం కోసం పోరాడుతున్నదన్నారు. రాజ్యాంగ ప్రజాస్వామిక లౌకిక విలువలు పరిరక్షణ కోసం గట్టిగా పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బట్టుపల్లి. అనురాధ , జిల్లా అధ్యక్షురాలు అవ్వరు, రామేశ్వరి, జిల్లా సహాయ కార్యదర్శి దోనూరు.నిర్మల ,జిల్లా కోశాధికారి కల్లూరి. నాగమణి, జిల్లా నాయకులు మల్లెల. లలిత


ఆలేరుటౌన్


రామన్నపేట

,ఎండి రేష్మ కొత్త .లలిత ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో జీపు జాతలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బట్టుపల్లి. అనురాధ ,జిల్లా అధ్యక్షురాలు ,అవ్వారు.రామేశ్వరి, జిల్లా సహాయ కార్యదర్శి దోనూరు .నిర్మల ,జిల్లా కోశాధికారి కల్లూరి.నాగమణి, జిల్లా నాయకులు మల్లెల. లలిత ,ఎండి . రేష్మ, కొత్త. లలిత ,ఐలి. అంజమ్మ, మోరిగాడి.రాజమణి ,పూలమ్మ , లక్ష్మి , శారద, సువర్ణ ,శకుంతల , భాగ్యమ్మ , మహాలక్ష్మి ,విజయ , కౌసల్య , బండ. లక్ష్మి ,సుగుణమ్మ , విజయ , ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు, ఇక్బాల్, సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి.రమేష్, ఘనగాని. మల్లేష్ , మోరి గారి .అశోక్ ,మోరి గారి. అంజయ్య పాల్గొన్నారు.

పాలకులు అవలంబించే మహిళ వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

రామన్నపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే మహిళా వ్యతిరేక విధానాలపై మహిళలు సంఘటితంగా ఉద్యమించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. ఐద్వా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన జీపు జాతా శనివారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా నాయకురాలు జంపాల అండాలు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళా వ్యతిరేక విధానాలు అవలంబించే మోడీ ప్రభుత్వ విధానాలను మహిళలు ప్రతిఘటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ 33 శాతం మహిళా రిజర్వేషన్ నూ 2024 సార్వత్రిక ఎన్నికల్లోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5న నిర్వహించే చలో డిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి దోనూరి నిర్మల, యాత్రా సభ్యులు కల్లూరి నాగమణి, కొత్త లలిత, మండల నాయకులు జంపాల అండాలు, సింగిల్ విండో డైరెక్టర్లు కొమ్ము అంజమ్మ, కల్లూరి సైదమ్మ, రాదిక, చైతన్య, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జల్లేల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కందుల హనమంతు, బల్గూరి అంజయ్య భాస్కర్, గొరిగె సోములు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు రెవెన్యూ డివిజన్ పై ఎమ్మెల్యే వైఖరిని ప్రకటించాలి

- ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ప్రజా సమస్యల పరిష్కారం పేరుతో, ప్రజలను భ్రమలకు గురి చేస్తూ, బూటకపు ప్రజా దర్బార్ ను నడపడం కాదని, అసలైన ప్రజాదర్బార్ ఆలేరు రైల్వే గేట్ లో కొనసాగుతుందని, ఈ ప్రజా దర్బారులో ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పట్ల,గత రెండు సంవత్సరాల క్రితం రెవెన్యూ డివిజన్ ఏర్పడుతుందని ప్రకటించిన ప్రకటనపై ఎమ్మెల్యే గొంగిడి సునీత తమ సమాధానం స్పష్టం చేయాలని , ఆలేరు మాజీ ఎమ్మెల్యే, జడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ అన్నారు. ఆలేరు పట్టణంలో శనివారం ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో 5వ రోజు నిరవధిక ధర్నా ను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆలేరు ప్రాంత అభివృద్ధి పట్ల ఎలాంటి శ్రద్ధ లేని ఆలేరు స్థానిక ఎమ్మెల్యే తన తొమ్మిది సంవత్సరాల పదవీ కాలాన్ని సొంత ప్రయోజనాలు, తమ అభివృద్ధి కోసమే వాడుకున్నారని ఆరోపించారు.ఆలేరు నియోజకవర్గ కేంద్రం అని పేరుకు మాత్రమే తప్ప, ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు.ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపు నూరి వీరేశం,సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్దన్,



సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మొరిగాడి చంద్రశేఖర్, సిపిఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ మాట్లాడారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కాకుండా అడ్డు తగులుతున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత వైఖరిని, ప్రజా వ్యతిరేక చర్యలను ప్రజలు ఎక్కడికక్కడ ఎండగట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలేరు డివిజన్ సాధన పోరాట కమిటీ నాయకులు చిరబోయిన.రాజయ్య, ఎండి. సలీం, ఇక్కిరి .శ్రీనివాస్, కల్లెపు. అడవయ్య, పద్మ. సుదర్శన్, నమిలే. అంజిబాబు, వంగాల. నరసింహారెడ్డి, బొడ్డు.ఆంజనేయులు, సముద్రాల. సత్యం, బాంబే . రవి, కామిటికారి. అశోక్, బడుగు. జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే

ఎస్సీ ఎస్టీల బతుకులు మారుతాయి

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఎస్సీ, ఎస్టీల బతుకులు మారుతాయని దళితులను ప్రతిసారి మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుండాల మండలం వంగాల గ్రామం నుంచి 20 దళిత కుటుంబాలు బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ దళితులను ఓటు వేసే యంత్రాలుగా వాడుకుంటున్నారన్నారు. ఎన్నికల ముందు దళితులకు



పథకాల ఆశ చూపి ఓట్లు దండుకుంటున్నారని, తర్వాత వారిని పూర్తిగా విస్మరిస్తున్నారని ఆరోపించారు. దళితులందరికీ దళిత బంధు ఎలక్షన్లకు ముందే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏలూరి రామిరెడ్డి, ఎంపీటీసీ కొర్నే నరేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ, మండల ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోమన్న, సీనియర్ నాయకులు మంగమ్మ, నరసయ్య, యాదయ్య, బాల్ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమల్లో చిత్తశుద్ధి కరువు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పేద ప్రజలకు సంక్షేమ పథకాల అమల్లో ప్రాస ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, జూకంటి. పౌలు అన్నారు. ఆలేరు మండలంలోని గుండ్ల గూడెం గ్రామంలో శనివారం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు గాలికి వదిలేసినయని ,ఏదైతే దళిత.బంధు, బీసీ.బందు, గృహలక్ష్మి సంక్షేమ పథకాలు ,అధికారుల దగ్గర ఉండకుండా, అధికార పార్టీ గ్రామ అధ్యక్ష ల, దగ్గర లీస్ట్ ఉండి సెక్రటరీ సర్వే చేసి ఎమ్మార్వో కి అందజేస్తే, ఇంతవరకు ఎలాంటి రిపోర్ట్ తెలపడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మకంటి.లక్ష్మీనారాయణ, మిట్టపల్లి .బిక్షపతి, చిక్కిళ్ళ. పరుశురాములు, జుక్కటి.అండాలు, కేతవత్తు. లక్ష్మి ం పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్య పరామర్శ

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేటమండలం లో నర్సాపురం గ్రామానికి చెందిన నీల నర్సింహులు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబాన్ని ఆలేరు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య శనివారం పరామర్శించారు. వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, సిలువేరు బాలరాజు,వీరేశం, బసవయ్య ,అంజిరెడ్డి, బీరప్ప, నవీన్ కుమార్, యాదగిరి, బాల మల్లేశం వీరయ్య

రైతులకు రూ.199కే ప్రమాద బీమా

నవతెలంగాణ-భువనగిరి రూరల్

రైతులకు ఏడాదికి రూ.199తో మూడు లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు మన గ్రోమోర్ కంపెనీ మేనేజర్ కోల ఉపెందర్ తెలిపారు.శనివారం స్థానిక గంజ్ లో ఉన్న మన గ్రోమోర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ 18 నుంచి 65 ఏండ్లు కలిగిన వారు ఈ బీమా అర్హులని, కేవలం 199 రూపాయలు మాత్రమే చెల్లించి ఈ బీమా పొందవచ్చని తెలిపారు. ఈ బీమా పాము కాటు,పిడుగుపాటు,విద్యుత్ గాతం రోడ్డు ప్రమాదాలకు వర్తిస్తుంది అన్నారు. వివరాల కోసం మన గ్రోమోర్ సెంటర్ 9701601647 , 9154439414 కి సంప్రదించాలని పేర్కొన్నారు.



చేనేత సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ -భూదాన్‌పోచంపల్లి

చేనేత సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం పోచంపల్లి చేనేత సహకార సంఘం 67 వార్షిక 65వ సర్వసభ సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో చేనేత కార్మికులకు పనులు లేక ఆకలి చావులు ఆత్మహత్యలు చేసుకుంటున్న సమయంలో ఉద్యమ నాయకుడు కేసీఆర్ జోల పట్టి చేనేత కార్మికులకు భరోసాను కల్పించారు పోచంపల్లి చేనేత వస్త్రాలు దేశ విదేశాల్లో మంచి గుర్తింపు లభించిందన్నారు వ్యవసాయ రంగం తర్వాత అతిపెద్ద రంగం చేనేత చేనేత రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందదన్నారు. చేనేత కార్మికుల ప్రత్యేక పథకాలు కేసీఆర్ తీసుకొచ్చి కార్మికుల సంక్షేమానికి త్రిఫ్ట్ ముడి సరుకుల సబ్సిడీ చనిపోయిన చేనేత కార్మికులకు తక్షణమే సహాయం చేనేత కార్మికులకు ప్రభుత్వం అందించే స్కీములను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చేనేత నాయకులు తనక రమేష్ మాట్లాడుతూ చేనేత కార్మికుల నేసిన వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేసినట్లయితే కార్మికుల జీవనోపాధి మెరుగుపడుతుందన్నారు. పోచంపల్లిలో మార్కెట్ సదుపాయం కల్పించాలి ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేశం మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి వైస్ చైర్మన్ లింగస్వామ చేనేత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండలంలోని నాగారం గ్రామానికి చెందిన తుర్కపెల్లి సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.వారి కుటుంబానికి తనతో స్థానిక ప్రగతి కళాశాలలో చదువుకున్న పూర్వ మిత్రులు లక్ష రూపాయల ఆర్థిక సాయం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లం రమేష్, రఫీ ,గుండు మల్లా రెడ్డి, కునపురి శ్రీశైలం, వంగాల లింగ స్వామీ, బర్ల వెంకటేశం, విగ్నేష్, నగేష్ , మమతా , లింగ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కౌన్సిలర్ బొడిగె అరుణబాలకృష్ణగౌడ్ తెలిపారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని 10వ వార్డులో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలోని పాఠశాల పిల్లలతోపాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పరిసరాల్లో ఉన్న చెత్తాచెదారం తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, ఆర్‌పీ హైమావతి, వార్డు ఆఫీసర్ బొంగు వెంకటేశ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతి

నవతెలంగాణ -రామన్నపేట

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం టీడీపీ నకిరేకల్ నియోజకవర్గం నాయకులు మండలంలోని వెల్లంకి గ్రామలోడాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి యాతకుల అంజయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహా, రాష్ట్ర రైతు సంఘం నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి, రామన్నపేట మండల శాఖ అధ్యక్షులు నీల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వ ఆర్థిక సాయం



నవతెలంగాణ -రాజాపేట

రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన నేత కార్మికుడు మడూరి లక్ష్మణ్ దాస్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా వారి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం 1,50,000 వేల రూపాయల చెక్కును మడూరి లక్ష్మందాస్ భార్య రుక్మిణి భాయ్ కి శనివారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అందజేశారు. రఘునాథపురం గ్రామానికి చెందిన మరో నేత కార్మికుడు వెంగల్ దాస్ ఉపేందర్, అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా వారి కుటుంబానికి కూడా ఒక లక్ష యాభై వేల రూపాయల చెక్కును వెంగల్ దాస్ ఉపేందర్ భార్య రేణుకకు అందజేశారు. సింగారం గ్రామానికి చెందిన నేత కార్మికుడు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా వారి కుటుంబాన్ని కూడా ఆర్థిక సాయం వారి భార్య దుడుక భాగ్య కు కూడా ఒక లక్ష యాభై వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథపురం సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఈ నేత కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించినందుకుగాను ముఖ్యమంత్రి కేసీఆర్ కి మంత్రి కేటీఆర్ కి ఎమ్మెల్సీ ఎల్. రమణ కి, ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం సర్పంచ్ గాడి పెల్లి శ్రవణ్ కుమార్, మాజీ సర్పంచ్ గుర్రం సిద్ధిరాములు ,ఆలేరు సర్పంచ్ మాజీ సర్పంచ్ చింతకింది మురళి, పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల రాజకీయ శిక్షణాతరగతులను జయప్రదం చేయండి

- మండలకార్యదర్శి గంగదేవి సైదులు

నవతెలంగాణ-చౌటుప్పల్

సీపీఐ(ఎం) మండల రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 2,3 తేదీల్లో మండలపరిధిలోని ఎస్.లింగోటం గ్రామంలోని దుర్గసాయి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్టు, ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి గంగదేవి సైదులు పిలుపునిచ్చారు. శనివారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ నాయకులతో కలిసి శిక్షణ తరగతుల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా పార్టీ సభ్యులను రాజకీయంగా చైతన్యం చేయడం కోసం, పార్టీ సభ్యులకు ఎప్పటికప్పుడు రాజకీయ దిశా నిర్దేశం చేయడంతోపాటు పార్టీ నిర్మాణ పద్ధతులను వివరిస్తూ ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న



బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి చైతన్యపర్చడం కోసం ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, విద్యార్థి, యువజన మహిళా వ్యతిరేక విధానలను తిప్పికొట్టడం కోసం ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, గడ్డం వెంకటేశ్, మండలకార్యదర్శివర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, మండలకమిటీ సభ్యులు కొండె శ్రీశైలం, చెన్నబోయిన వెంకటేశ్, బోయ యాదయ్య, శేఖర్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించకుంటే ప్రగతి భవన్‌ను ముట్టడిస్తాం

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి

నవతెలంగాణ- రామన్నపేట

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేవరకు పోరాటం ఆగదని, సమస్యలు పరిష్కరించుకుంటే ప్రగతి భవన్ ను ముట్టడిస్తామని సిఐటీయు జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి హెచ్చరించారు. అంగన్వాడీల సమ్మె 20వ రోజుకు చేరిన సందర్భంగా శిబిరంలో శనివారం వంటా-వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఇరవై రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించమని కోరుతూ ఉంటే నిర్బంధాలు ప్రయోగిస్తూ ఉన్నారనిన్నారు. కనీస వేతనం పెంచి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఆరోగ్యభీమా కల్పించాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడీలపై వేధింపులు ఆపాలని వినతి

రాజ్యాంగబద్ధంగా హక్కుల కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్లు, వర్కర్ల పట్ల ఐసిడిఎస్ అధికారుల వేదింపులు ఆపాలని రామన్నపేట సిడిపిఓ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సూపర్వైజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా, గొరిగె సోములు, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, బొడ్డుపల్లి వెంకటేశం, అధ్యక్ష,కార్యదర్శులు గురుక లళిత,బాదే మంజూల, నందీశ్వర్, సోమయ్య బోయిని ఆనంద్, కందుల హనుమంతు, బద్రున్నిస, కవిత, సరళ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలు చేస్తున్న సమస్యలు పరిష్కరించకుండా వారిని చిన్నచూపు చూడడం తగదని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దైద రవీందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంగన్వాడి నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని స్థానిక పార్టీ నాయకులతో కలిసి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొహమ్మద్ జమీరుద్దీన్, మిర్యాల మల్లేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాదె శోభ, మండల కాంగ్రెస్ నాయకులు అయ్యాడపు నర్సిరెడ్డి, ఉయ్యాల నరసింహ, కంభంపాటి రమేష్, యాదాసు దుర్గ, కృష్ణ, గుండాల సతీష్, బదె బిక్షమయ్య, అంగన్వాడీ టీచర్లు జక్క మంజుల, సరళ, సువర్ణ, పుష్ప, సంధ్య, ధనమ్మ, సరూప, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : అంగన్వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం 20వ రోజున అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి సంఘం నాయకురాలు రమ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడానికి ముఖ్య పాత్ర


రామన్నపేట

పోషించినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. 45 సంవత్సరాలుగా ఐసిడిఎస్ లో పనిచేస్తున్నట్లు కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సునీత, రుక్మిణి, భువనేశ్వరి, అనిత, భాగ్య, సరిత, రాధిక, వినోద, పద్మ శ్యామల, లలిత లు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: పట్టణంలో శనివారం సాయిబాబా ఆలయంలో అంగన్వాడీ టీచర్లు తమ సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ పొర్లు దండాలు పెట్టారు. అనంతరం అంగన్వాడి ప్రాజెక్ట్ నాయకురాలు పద్మ మాట్లాడుతూ ఉద్యోగాలు పర్మినెంట్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతరం సాయిబాబా ఆలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగుల. రమ ,వసంత ,సంపూర్ణ ,విజయ ,స్వర్ణలత ,అనురాధ , లక్ష్మి మంజుల ,విజయ , కళమ్మ ,శాంత , ఉపేంద్ర , సరిత ,నర్సమ్మ ,సిహెచ్. సరిత పాల్గొన్నారు.

అంగన్వాడీలను పర్మినెంట్ చేసి వారికి కనీస వేతనం 26000 నిర్ణయించి, వెంటనే అమలు చేయాలని ,ఐఎఫ్‌టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్ డిమాండ్ చేశారు. శనివారం, ఆలేరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట 20 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల సమ్మె శిబిరాన్ని ఐఎఫ్‌టియు, సీపీఐ, సీపీఐఎంఎల్‌న్యూడెమోక్రసీ, బీసీ సంఘం, ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ నాయకులు సందర్శించి తమ మద్దతును తెలిపారు. . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రమ, పద్మ, మంజుల, అన్నపూర్ణ, మంజుల, సరిత, అరుణ, మనోరమ, సంతోష, కవిత, రామేశ్వరి, మంగమ్మ, వరమ్మ, శాంతమ్మ, నీలమ్మ, ఎలిజబెత్, పుష్ప, నీరజ, సంఘీభావం తెలిపిన నాయకులు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కల్లేపు అడవయ్యా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పద్మ


భూదాన్‌పోచంపల్లి

సుదర్శన్,రెవెన్యూ డివిజన్ పోరాట కమిటీ కన్వీనర్ పసుపునురి వీరేశం, కో కన్వీనర్ ఎం.డీ.సలీం, కేమిడి ఉప్పలయ్య, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరబోయిన రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : అంగన్వాడీ , మధ్యాహ్న భోజన కార్మికులను సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి తమ సమస్యలను పరిష్కరించాలని శనివారం సీఐటీయూఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే శేఖర్ రెడ్డిని అడ్డుకొని వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ,మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు మధ్యాహ్న భోజన కార్మికులు సునంద వసంత జంగమ్మ రుక్మిణి కవిత. పద్మ. సువర్ణ సునీత మంగ. శమల.యాదమ్మ.వెంకటమ్మ.అంజమ్మ.బులక్ష్మి.రామ. శంకరమ్మ. జయమ్మ. యాదమ్మ వసంత అగమ్మ. పాల్గొన్నారు

రాజాపేట: రాజాపేట రాజాపేట మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ చేస్తున్న సమ్మె శనివారం నాటికి 20వ రోజుకు చేరింది. ఈ సమ్మెలో భాగంగా శనివారం రాజపేట సమీపంలోని మల్లన్న గుట్ట మీద గుడి గుడిలో మల్లన్న దేవునికి పొర్లు దండలతో మొక్కుతూ వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. తమ సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వానికి జ్ఞానోదయం కల్పించాలని వేడుకున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కరుణించి అంగన్వాడీలకు కనిస వేతన 26వేల రూపాయలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలనీ డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ తర్వాత టీచర్ కి పది లక్షలు, ఆయాకి ఐదు లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న, భాగ్యలక్ష్మి, భూలక్ష్మి, గిరెడ్డి పద్మ, రజిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదు

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి. ఇమ్రాన్

నవతెలంగాణ- భువనగిరి రూరల్

మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ఆరోపించారు. శనివారం కలెక్టరేట్ ఎదుట ఆశాలు చెవిలోపూలు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, మధ్యాహ్న భోజన వంట కార్మికుల జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షులు జిన్న కృష్ణ నాయకులు నిర్మల, సంధ్య, లక్ష్మీ, స్వప్న, అనసూర్య, శ్యామ్, అండాలు, వాణి, కృష్ణవేణి, లలిత పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్‌కు సన్మానం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోద శ్రీనివాస్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామక ఉత్తర్వులను జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి జారీ చేసినట్లు తెలిపారు. శనివారం ఆయనను గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి బొల్లెపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కిడి బాలయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోద నరేందర్ గౌడ్ గోదా సాయిలు గౌడ్ , మండల ఉపాధ్యక్షులు గుమ్మిడేల్లి రమేష్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్ ప్రధాన కార్యదర్శి ఉడుత కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పొయ్యి వెలగలేదు... ఎసరు పెట్టలేదు

- 10 శాతం విద్యార్థులు పస్తులే
- సగం మంది విద్యార్థులే ఇంటి నుంచి లంచ్ బాక్సులు
- ప్రభుత్వం నిర్లక్ష్యంతో విద్యార్థులకు తప్పని తిప్పలు
- విద్యార్థులు అంటే ..ప్రభుత్వానికి చిన్న చూపు
- అక్కనపల్లి సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్

నవతెలంగాణ - నార్కట్ పల్లి





ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న. బడుగు బలహీన వర్గాల విద్యార్థుల హాజరు శాతం పెంచి. మధ్యాహ్నం సంపూర్ణ భోజనం అందించి. పాఠశాలను బలోపేతం చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం. లక్ష్యం ఘనమైనప్పటికీ. క్షేత్రస్థాయిలో పనిచేసే మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు సకాలంలో బిల్లు చెల్లించడం, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సకాలంలో వేతనాలు చెల్లించకపోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభుత్వ వైఖరికి నిరసనగా సమ్మె బాట పట్టారు. దీంతో పాఠశాలలో ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదు. మండల వ్యాప్తంగా 29 గ్రామపంచాయతీలో 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 37 ప్రాథమిక పాఠశాలలు, రెండు ప్రాథమిక ఉన్నత పాఠశాల లు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 2885 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అందులో 1567 మంది బాలురు, 1318 మంది బాలికలు ఉన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న 50 పాఠశాలలో ఒకటి రెండు చోట్ల తప్ప పొయ్యి వెలగలేదు.. ఎసరు పెట్టే పరిస్థితి కనిపించడం లేదు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ మధ్యాహ్న భోజన ఏజెన్సీ నడిపేందుకు గ్రామాల్లో ఏ ఒక్కరు ముందుకు రావడం లేదు. దీంతో పొయ్యి వెలగలేదు.. ఎసరు పెట్టే పరిస్థితి కనిపించడం లేదు.

10 శాతం విద్యార్థులు పస్తులే..

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న తరుణంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెబాట పట్టడంతోమండల వ్యాప్తంగా ఉన్న 50 పాఠశాలలో శనివారం హాజరైన విద్యార్థుల్లో 10 శాతం విద్యార్థులు ఇంటి దగ్గర నుంచి బాక్సులు తెచ్చుకోవడం కానీ ఇంటికి వెళ్లి తినడం కానీ చేయకుండా పస్తులు ఉన్నట్లు తెలుస్తుంది. శనివారం మండల పరిధిలోని అక్కనపల్లి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల, నెమ్మని , తొండ్లాయి పాఠశాలను నవ తెలంగాణ సందర్శించి సర్వే నిర్వహించగా ఈ విషయం వెల్లడైంది.

సగం మంది విద్యార్థులే ఇంటి నుంచి లంచ్ బాక్సులు..

మధ్యాహ్న భోజన ఏజెన్సీలు వంట వండడం బంద్ చేసిన తర్వాత పాఠశాలకు వచ్చే విద్యార్థులు సగం మంది మాత్రమే ఇంటి వద్ద నుంచి లంచ్ బాక్స్ లను తెచ్చుకుంటున్నారు. పాఠశాలకు దగ్గరగా ఉన్న సగం మంది విద్యార్థులు ఇంటికి వెళ్లి తినీ రావడం, దూరం ఉన్న విద్యార్థులు ఇతర గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు లంచ్ బాక్స్ లు తెచ్చుకోకుండా పస్తులు ఉంటున్నట్టు తెలుస్తుంది. మధ్యాహ్న భోజన సమయం 40 నిమిషాల పాటు ఉండడంతో పాఠశాల నుంచి ఇంటికి వెళ్లి తిరిగి రావడం వల్ల. మధ్యాహ్నం ప్రారంభం అయ్యే తరగతులకు ఆలస్యంగా వస్తున్నారని జరిగింది ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

ప్రభుత్వం నిర్లక్ష్యంతో విద్యార్థులకు తప్పని తిప్పలు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం పథకాన్ని సమర్థవంతంగా జరిగే విధంగా సకాలంలో బిల్లులు చెల్లించడం వారికి వేతనాలు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంతో విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదు. గత ఏడు మాసాల నుంచి మధ్యాహ్నం భోజనం రాకపోవడంతో సమ్మెబాట పట్టక తప్పలేదని ఏజెన్సీలు వాపుతున్నారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవడానికి విద్యార్థులకు శక్తి అవసరం మధ్యాహ్న భోజనం అందుబాటులో లేకపోవడంతో సగం మంది విద్యార్థులు ఇంటి నుంచి తెచ్చుకున్న లంచ్ బాక్స్ లను తింటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం పగటి వేళల్లో వ్యవసాయ పనులకు వెళ్లడం ఇతర పనులకు వెళుతూ ఉంటారు. దీంతో చాలామంది విద్యార్థులు పాఠశాల నుంచి ఇంటికి వెళితే అందుబాటులో ఉండడం లేదు. విద్యార్థులు ఇంటికాడ తింటున్నారు లేదో కూడా తెలియని పరిస్థితి దాపురించింది. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం కోసం వేగంగా ఇంటికి వస్తున్న క్రమంలో ప్రమాదాలకు అవకాశాలు ఉన్నాయని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులు అంటే ..ప్రభుత్వానికి చిన్న చూపు
అక్కనపల్లి సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్.

ప్రభుత్వ పాఠశాలలో చదివి చదివే బడుగు బలహీన వర్గాల విద్యార్థులంటే ప్రభుత్వానికి చిన్న చూపు. అందుకే పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు బియ్యం తప్ప సరుకులు కొనుగోలు చేసుకోవడానికి వాళ్ళ జీవనం గడపడానికి కావలసిన డబ్బులను సకాలంలో చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో వారు సమ్మె బట పట్టారు. విద్యార్థులకు ఎన్నికల్లో ఓట్లు ఉండవు కాబట్టే ప్రభుత్వ పాఠశాలలో ఏం చేస్తున్నా ఏమి కాదులే అనే ప్రభుత్వ ధీమా విద్యార్థులకు శాపంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పెంచిన వేతనాల చెల్లింపునకు బడ్జెట్ విడుదల చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్



మధ్యాహ్న భోజన కార్మికులకు ముఖ్యమంత్రి పెంచిన వేతనాలకు బడ్జెట్ కేటాయించి కార్మికులకు వేతనాలు చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం కార్మికులతో కలిసి ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వేతనాలకు కోసం బడ్జెట్ రిలీజ్ చేశామని చెప్తూ కార్మికులను మోసం చేస్తుందని, ఇప్పటికీ కార్మికుల ఖాతాలో ఏ ఒక్కరికి బిల్లులు, వేతనాలు రాలేదని అన్నారు. అనేక నెలల నుండి బిల్లులు రాక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అప్పులు తెచ్చిన దగ్గర వడ్డీలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. ఇప్పుడున్న మెనూ చార్జీ సరిపోవడం లేదంటే కొత్త మెనూ తీసుకువచ్చి కార్మికులను ఆందోళనకు గురి చేస్తున్నారని మెనూకు సంబంధించిన విధివిధానాలు రూపొందించి బడ్జెట్ కేటాయించాలని లేనిపక్షంలో మెనూ సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరవధిక సమ్మెలో జిల్లాలో 32 మండలాలలో మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు సుమారు 1050 పాఠశాలలలో వంట బంద చేసి సమ్మెలో పాల్గొనడం వలన 120,000 మంది విద్యార్థులు భోజనం అందక ఇబ్బందులకు గురవుతున్నారని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. కార్మికుల ఖాతాలో వేతనాలు పెండింగ్ బిల్లులు వేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ మాట్లాడుతూ సమ్మెలో ఉన్నటువంటి కార్మికుల పట్ల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బెదిరింపులకు దిగుతున్నారని, వర్కర్లను మాట్లాడాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలా చేయడం సరికాదని అన్నారు. కార్మికులు వేతనాలు రాక ఇబ్బందులకు పడుతుంటే మరి భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని బెదిరింపులకు పాల్పడడం తడదన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె కరిమున్నీసా, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న, సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు, వరికుప్పల ముత్యాలు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పోలగాని యాదమ్మ, నీరుడు రాజ్యలక్ష్మి, మేడి సైదులు, పానుగంటి లక్ష్మమ్మ, యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శిలు అల్లి అనురాధ, ముత్తమ్మ, దొడ్డి ఆండాలు, అనుముల అలివేలు, లక్ష్మమ్మ, గంగుల దమయంతి, పాటి కృష్ణమ్మ, కొప్పు మంగమ్మ హంస, రాయించు సైదమ్మ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ జ్యోతి

నవతెలంగాణ- వలిగొండ రూరల్



తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని నేటితరం కొనసాగించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ జ్యోతి పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సమావేశం మాజీ సర్పంచ్ మొగిలిపాక గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న నైజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాడిన గ్రామ అమరవీరులు ముద్దసాని వెంకట నరసింహారెడ్డి, వారాల లచ్చయ్య, యాస బుగ్గరామ్ రెడ్డి ఈ ప్రాంతానికి పోరాటా స్ఫూర్తిని రగిలించి వన్నె తెచ్చారన్నారు. నేటి పాలకులు ప్రజలను మోసగిస్తూ ప్రజలపై బారాలను మోపుతున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువులైన గ్యాస్, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. ప్రజా సమస్యలైన ఇల్లు, ఇంటి స్థలాలు, పెన్షన్, డబల్ బెడ్ రూమ్ ల సాధనకై ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు గ్రామ శాఖ కార్యదర్శి గుండెపురి నరసింహ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అప్పం రాజేశ్వరి, రైతు సంఘం మండల కార్యదర్శి సత్తిరెడ్డి, కవిడే సురేష్, వెల్మకన్నె బాలరాజు, జక్క రాఘవరెడ్డి, సంగి శ్రీనివాస్, మొగిలిపాక జహంగీర్, మర్ల నరసింహ, దోనూరి నిర్మల, కల్లూరి నాగమణి, కొత్త లలిత తదితరులు పాల్గొన్నారు.

ఏకపక్ష నిర్ణయాలు మానుకోవాలి

నవతెలంగాణ-మునగాల



సంక్షేమ పథకాలు లబ్దిదారుల ఎంపికలో బీఆర్ఎస్ అమలు చేస్తున్న ఏకపక్ష నిర్ణయాలను మానుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు సూచించారు.పార్టీ మండల కమిటీ సమావేశం శనివారం షేక్ సైదా అధ్యక్షతన అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు, బీసీ, మైనార్టీలకు లక్ష రూపాయల సహాయం, గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపికను ఏకపక్షంగా చేయడం విడ్డూరంగా ఉందన్నారు.గ్రామ సభలు నిర్వహించకుండానే అధికారుల జోక్యంతో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.బీఆర్ఎస్ కార్యకర్తలకే పథకాలను కేటాయించడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి అర్హులైన పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అందే విధంగా చూడాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి,జి.వెంకట్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, జె.విజయలక్ష్మి వి.వెంకన్నటి స తీష్, ఎం.గోపయ్య, బి ఉపేందర్, గురవయ్య,నాగయ్య,ఆరె రామకృష్ణారెడ్డి, బోళ్ళ కృష్ణారెడ్డి, ఆర్. రమేష్, పాల్గొన్నారు.



దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.శనివారం స్థానిక పార్వతీ భీమలింగేశ్వర స్వామి దేవాలయంలో నూతన ఆలయ కమిటీ ఛైర్మెన్ బెల్లంకొండ అమర్, ధర్మకర్తల శీలం సైదులు, పెద్ది పుష్ప చికాకుల శ్రీనివాసచారి గొప్పన రాజు ఆ ఎక్స్ అఫీషియో నెంబర్ రెంటాల రవిశర్మలచే ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో దేవాలయాలు కొత్త శోభను సంతరించుకున్నాయన్నారు.సీఎం అయిన తర్వాత దేవాలయ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించారు.ఆలయంలో పూజల కోసం ధూప దీప నైవేద్యం ఖర్చులకోసం,బ్రాహ్మణులకు గౌరవ వేతనం మంజూరు చేశారన్నారు భక్తుల సహకారంతో ఆలయాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గల్లీ అర్చన రవి వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు ఈవో కొండారెడ్డి,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చిట్యాలఅమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండరామచంద్రగౌడ్, ఓరుగంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మట్టపల్లి సేవాలాల్ అన్నదాన సతరానికి 10 లక్షల విరాళం

మట్టపల్లి దేవాలయం వద్ద నూతనంగా నిర్మించనున్న సేవాలాల్ అన్నదాన సత్రానికి 10 లక్షల రూపాయల విరాళం ఇస్తున్నట్టు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు డైనింగ్‌హాల్ నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు వచ్చే దసరా రోజున భూమి పూజ జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి కొండానాయక్,జెడ్పీటీసీ జగన్, నగేష్‌రాథోడ్,బి.వెంకటేశ్, చంద్రమౌళి,తులసిరామ్, జిలేంద్రుడు,పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ 300 యూనిట్ల వరకు పెంచాలి



- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఎస్సీ, ఎస్టీ కాలనీలకు ఇచ్చే ఉచిత విద్యుత్తు ను 101 యూనిట్ల నుండి 300 యూనిట్ల వరకు పెంచాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. శనివారం జిల్లా విద్యుత్ ఎస్ఈ తరుపున ఆఫీస్ ఏఈ చిట్యాల రాజు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ దళితులకు , గిరిజనులకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం 2018 లో 342 జీవోను జారీ చేసిందని తెలిపారు. ఆ జీవో ప్రకారం 101 యూనిట్లు విద్యుత్ వాడిన దళిత , గిరిజనుల దగ్గర బిల్లులు వసూలు చేయరాదని, కానీ కిందిస్థాయిలో విద్యుత్ శాఖ సిబ్బంది బిల్లులు వసూలు చేస్తూ ఆయా వర్గాల వారిని ఇబ్బందికి గురి చేస్తున్నారని విమర్శించారు. బిల్లు చెల్లించని వారిపై కేసులు నమోదు చేస్తున్నారని విద్యుత్తు లైను తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పెంచి ఇవ్వాలన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రధాన పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలో 300 ఉచిత విద్యుత్తు ఉండాలని కోరారు. ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు రెమిడాల పరిషరాములు, గాదె నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్, ,కోడి రెక్క మల్లన్న, ఉంటే పాక కృష్ణ, సహాయ కార్యదర్శి బొల్లు రవీంద్ర కుమార్, తక్కెళ్ళపల్లి శ్యామ్ లు మాట్లాడుతూ ఉచిత విద్యుత్ అమలు చేయాలని అనేకసార్లు విద్యుత్ శాఖ ఎస్ఈకి విన్నవించినప్పటికీ అమలు కావడం లేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుంచి మీటర్లు లేని నిరుపేదలకు తక్షణమే మీటర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మండలంలో మళ్లీ భూకంపం

నవతెలంగాణ-చింతలపాలెం

మండలంలో మళ్లీ భూకంపం సంభవించింది. శుక్రవారం రాత్రి 9:28 నిమిషాలకు పది సెకండులు 2.4 భూకంపం లేఖిని (సిస్మోగ్రాఫ్) పై నమోదయ్యాయి భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి.దీంతో మండల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడి ఇళ్లల్లో నుండి బయటకు వచ్చారు.ఏడాదికాలంగా భూకంపాలకు విరామం రావడంతో ఇకా భూకంపాలు రావనే అందరూ ఊపిరి పీల్చుకుంటుండగా తాజాగా వచ్చిన భూకంపంతో ప్రమాదం ఇంకా తప్పలేదని ప్రజలు భావిస్తున్నారు.2020లో ఈ ప్రాంతానికి భూకంపాలు పరిచయమయ్యాయి.అప్పట్లో ప్రతి రోజూ పదుల సంఖ్యలో భూ ప్రకంపనలు వచ్చాయి.

భూ ప్రకంపనలకు పులిచింతల ప్రాజెక్టు డ్యాం కారణమా

మండలంలోని ప్రజలు భూప్రకంపనలకు పులిచింతల ప్రాజెక్టు డ్యాం కారణమని భావిస్తున్నారు.నాడు ప్రజలకు పలు సందేహాలు రావడంతో భూభౌతిక పరిశోధన శాస్త్రవేత్తలు ఈ ప్రాంతంలో పర్యటించి పులిచింతల ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటి నిల్వ వల్ల భూ అంతర్భాగంలో పొరలపై భారం పడి ఈ భూకంపాలు సంభవిస్తునట్లు తేల్చారు. ఏడాదిన్నర పాటు సుమారు వెయ్యి సార్లు భూకంపాలు వచ్చినట్లు భూకంపం లేఖిని (సిస్మోగ్రాఫ్) పై నమోదయ్యాయి. కాగా పులిచింతల ప్రాజెక్టులో 45.77 టీఎంసీలకు ప్రస్తుతం 31.92 టీఎంసీల నీటి నిల్వ వుంది. కాబట్టి ఈ భూకంపాలు ఇలాగే కొనసాగుతాయో, ఆగుతాయో అని వేచి చూడాలి.

ఆలేర్ రెవెన్యూ డివిజన్ గెజిట్ విడుదల చేయాలని వినతి

ఆలేరుటౌన్: రెవెన్యూ డివిజన్‌ని ఏర్పాటు చేస్తూ గెజిట్ విడుదల చేయాలని కోరుతూ ఆలేరు పట్టణంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. 2021 జనవరిలో ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే గొంగిడి. సునీత ఆలేరు పట్టణంలోని అతిధి గృహం లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి చెప్పారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చే, ప్రకటన ఇప్పించాలని మాట నిలబెట్టుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ. ఉపేందర్ రెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం. పద్మా వెంకటస్వామి, కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు, కే. వెంకటేశ్వరరాజు, కౌన్సిలర్ సిహెచ్. సునీత , పీఏసీఎస్ ,డైరెక్టర్ కె .సాగర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ, ఎండీ.జయినుద్దీన్ ,ఎగ్గిడి. మల్లయ్య, ఎగ్గిడిశ్రీశైలం మొతే వెంకటేష్, గాజుల. దశరథ, వల్లెపు. ఉప్పలయ్య,మల్లెల. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి

ఆలేరుటౌన్:జిల్లాలోని రామన్నపేటలో ఆర్థిక ఇబ్బందులలతో ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుడు, మిర్యాల.కిష్టయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలాఆదుకోవాలని ,చేనేత కార్మిక సంఘం, రాష్ట్ర సహాయ కార్యదర్శి చేన్న.రాజేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేనేత కార్మికుడు కిష్టయ్య మగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారని, చేతినిండా పని లేక, కూలీ గిట్టుబాటు కాక ఆర్థిక ఇబ్బం దులతో కుటుంబాన్ని పోషించుకోలేక మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కిష్టయ్య కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈద్ మిలాన్ ఉల్ నది వేడుకలు

నవతెలంగాణ- భువనగిరి

పట్టణంకేంద్రంలో శనివారం మహమ్మద్ ప్రవక్త జన్మదిన పుష్కరించుకొని ఈద్ మిలాద్ ఉల్ నబీ (స) వేడుకల సందర్భంగా మస్జిద్ సహబా జలీల్‌పురాలో నిర్వహణ కమిటీ జమియత్ అన్సార్ ఆధ్వర్యంలో సభా , ర్యాలీ నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు షేక్ మీరాన్ చౌదరి ఆధ్వర్యంలో ఐక్యత, గంగా-జమున సంస్కృతి లో బాగంగా సమావేశంలో రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధుల తో సభా కార్యక్రమం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రవక్త తన శీలం, నైతికతతో మానవాళిని ప్రపంచానికి చాటిచెప్పారన్నారు. మీలాద్ ఉన్ నబి ర్యాలీ జలీల్‌పురా నుండి ప్రారంభమై పట్టణంలోని వివిధ ప్రాంతాలు, సమద్ చౌరస్తా, కుమ్మారీ వడా, ఖిలా రోడ్, అంబేద్కర్ చౌరస్తా, మెయిన్ రోడ్ మీదుగా సాగింది. ఈ కార్యక్రమంలో ఇర్షద్ ,అతికుర్ రహమాన్, కబీరుద్దీన్, హుసాముద్దీన్, కాజీమ్ అహ్మద్, గఫార్ చౌదరి, అమీరుద్దీన్, అతిక్ అహ్మద్, షుజావుద్దీన్, వలీబాబా పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



అక్టోబర్ 2 న నల్గొండ పట్టణం లో రాష్ట్ర పురపాలక,పట్టణ అభివృద్ధి, ఐ.టి.శాఖ మంత్రి కె.టి.రామారావు పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంఖుస్థాపన,ప్రారంభం చేయనున్న దృష్ట్యా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ పరిశీలించారు. మర్రి గూడ బై పాస్ జంక్షన్ , ఐ .టి.టవర్,సమీకృత వెజ్,నాన్ వెజ్ మార్కెట్,క్లాక్ టవర్ వద్ద అభివృద్ధి పనుల శంఖుస్థాపన శిలా ఫలకాలు,ఎన్.జి.కళాశాల లో ప్రగతి నివేదన సభ ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.పార్కింగ్,ట్రాఫిక్ నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పోలీస్, అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ కె.వి.రమణా చారి,డిఎస్పి. శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్ ఆలోచనలను ప్రభుత్వాలు అమలు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



వ్యవసాయ పితామహుడు స్వామి నాథన్ ఆలోచనలను ప్రభుత్వాలు అమలు చేయాలని అఖిల భారత కిసాన్ సంఘ్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు.శనివారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ వ్యవసాయ రంగంలో శాస్త్రీయ ఆలోచనలను తీసుకొచ్చి హరిత విప్లవాన్ని సృష్టించారని చెప్పారు. ఆధునిక పద్ధతులు, సేద్యంలో మెళకువలు, తక్కువ పెట్టుబడి అధిక దిగుబడి, శాస్త్రీయ పద్ధతులపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారన్నారు. వ్యవసాయ రంగంలో మార్పు కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అన్ని రకాల పంటల సాగుపై ఆయన చేసిన పరిశోధనలు యావత్తు రైతంగానికి ఎంతో దోహదపడ్డాయన్నారు. వ్యవసాయ సంక్షోభంలో నష్టాలనుండి రైతులు అధిగమించేందుకు స్వామినాథన్ సూచించిన సూచనలు సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. పాలకులు స్వామినాథన్ సిఫారసులు, ఆలోచనలు అమలు చేసి రైతుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవి నాయక్, రాగిరెడ్డి మంగా రెడ్డి, డా.మల్లు గౌతమ్ రెడ్డి, పోలేబొయిన వరలక్ష్మి,తిరుపతి రామ్మూర్తి, పాల్వాయి రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఊర్మిల,వాడపల్లి రమేష్, లెంకల మాధవరెడ్డి,రామారావు, రవినాయక్,నాగేశ్వర్‌నాయక్,భాషా తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేయాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలుచేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఎంసీసీ టీములకు సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలుపరిచే ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, సర్వైవల్ స్టాటిస్టికల్ టీమ్, వీడియో సర్వైవల్ టీమ్, వీడియో వీవింగ్ టీంలకు సంబంధించిన అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ పరిశీలకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సరైన శిక్షణ పొంది ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడానికి కృషి చేయాలన్నారు. అందుకు తగిన విధంగా శిక్షణ అవగాహన పొందాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఎవరూ అతిక్రమించకుండా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలు లోనికి వచ్చిన క్షణం నుండే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు లోనికి వస్తుందని, అందుకుగాను ఎన్నికల నిబంధనలను పాటించే విధానంపై శ్రద్ధ పెట్టాలన్నారు. అందుకు నియోజకవర్గం, మండల స్థాయిలలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎలక్షన్ విధుల పట్ల సీరియస్ ఎఫర్ట్ పెట్టాలని, ముందస్తుగా ఎలక్షన్ డమ్మీ వర్క్ చేసేలా మీ కార్యాచరణ ఉండాలని, ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన మొదటి రోజు నుండే 100 శాతం పనులు మొదలుపెట్టేలా సిద్ధం కావాలని, ఎన్నికల రిపోర్టులు సకాలంలో సమర్పించేలా పనితీరు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎ భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి పి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, నోడల్ అధికారులు, జిల్లా కలెక్టర్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, జిల్లా స్థాయి ఎన్నికల శిక్షకులు కడారి నరసింహారెడ్డి, రావి హరినాథ్ రెడ్డి, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

చీరల పంపిణీకి చర్యలు తీసుకోవాలి

- జిల్లాకు చేరిన నాలుగు లక్షల చీరలు
- అదనపు కలెక్టర్ శ్రీనివాస్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా చీరల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జే. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి, రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి మహిళకు బతుకమ్మ చీర అందజేయాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించినట్లు ఆయన వెల్లడించారు. అందులో భాగంగా జిల్లాలోని హిందూ, ముస్లిం, క్రైస్తవులతో పాటు అన్ని కులాలు, అన్ని మతాల పేద మహిళలందరికీ బతుకమ్మ కానుకగా బతుకమ్మ చీరలను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ బతుకమ్మ చీరల పంపిణీలో భాగంగా జిల్లాలో 5 లక్షల 61 వేల చీరలు అవసరం కాగా, చేనేత జౌళి శాఖ అధికారులు 4 లక్షల బతుకమ్మ చీరలను జిల్లాకు వచ్చాయని ఆయన తెలిపారు. అట్టి చీరలను శాలి గౌరారం, నాంపల్లి,నిడమనూరు, మిర్యాలగూడ గోదాములలో స్టోరేజ్ నుండి ఎంపీడీవోలు, తహాసిల్దార్లు సమన్వయం తో గ్రామాలకు తరలించి ప్రభుత్వ భవనం లలో స్టోరేజి చేయాలని సూచించారు. అక్కడి నుండి గ్రామ కమిటీల నిర్ణయం మేరకు గుర్తించిన మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తారని ఆయన వివరించారు. అదేవిధంగా బతుకమ్మ చీరల పంపిణీకి సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించి పారదర్శకంగా పంపిణీ జరిగేలా సంబంధిత అధికారులకు కృషి చేయాలన్నారు. ఈ మొత్తం బతుకమ్మ చీరల పంపిణీకి డిఆర్డిఓ నోడల్ అధికారిగా వ్యవహరిస్తరని ఆయన తెలిపారు. లబ్ధి దారుల జాబితా తహశీల్దార్లకు జిల్లా పౌర సరఫరాల అధికారి పంపించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, చేనేత జౌళి శాఖ ఏడి ద్వారక్,జిల్లా పౌరసరఫల సంస్థ మేనేజర్ నాగేశ్వర రావు, గిరిజన శాఖ అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్వరాష్ట్రంలోనే తండాల అభివృద్ధి

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



స్వరాష్ట్రంలోనే తండాలు అభివృద్ధి చెందాయని, మారుమూల తండాలు సైతం ప్రగతిబాట పట్టాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు. 5,6 వార్డులలోని వస్త్రంతండాకు చెందిన కాంగ్రెస్,బీజేపీ లకు చెందిన 150 మంది శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ సర్కారు అనేక పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరడం అభినందనీయం అన్నారు.రామగిరి నగేష్, విజయ సక్రునాయక్ , శ్రీను నాయక్‌ల ఆధ్వర్యంలో ధనావత్ జోగ్యానాయక్, టీకం, లాలు, హరియారెడ్డి, కళ్యాణ్, రాము, శంకర్, ధరావత్ విజయ్, నాగేంద్రబాబు, నాగు, కవితతో పాటు బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కౌన్సిలర్లు లీలాలింగానాయక్, బాషామియా పాల్గొన్నారు.

వివాదంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

- సామాజిక మాధ్యమాలలో వీడియోలు కలకలం
- ఇంటిని ఆక్రమించాడని ఎమ్మెల్యేపై ఆరోపణ

నవతెలంగాణ-కోదాదరూరల్

నియోజకవర్గ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మరో వివాదంలో చిక్కుకున్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చిన వీడియోలు నియోజకవర్గంలో కలకలం రేపాయి.తన ఇండ్లు ఆక్రమించాడని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై కాంట్రాక్టర్ కట్టా వెంకట్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.2018లో రూ 35 వేలకు ఎమ్మెల్యే బొల్లం తన ఇంటిని అద్దెకు తీసుకున్నారని, నాలుగు నెలల అద్దెను అడ్వాన్స్‌గా చెల్లించారన్నారు.ఇంటి అగ్రిమెంట్ చేసుకున్నట్టు నకిలీ డ్యాక్యుమెంట్లు సృష్టించారని, బీఆర్ఎస్‌లోకి వచ్చి ఎమ్మెల్యే అయ్యాక చుక్కలు చూపిస్తున్నారని ఘాటుగా ఆరోపించారు.ఇదేం అన్యాయమని అడిగితే ఎమ్మెల్యే బొల్లం నన్ను చంపేస్తానంటూ బెదిరిస్తున్నాడని,నకిలీ పత్రాలు కోర్టుకు సమర్పించి తనను నాలుగున్నరేండ్లుగా ముప్పు తిప్పలు పెడుతున్నారన్నారు. ఈ ఆరోపణలు సామాజిక మాధ్యమాలలో రావడంతో ఒకింత బీఆర్ఎస్ నాయకులు పట్టణ ప్రజలు గందరగోళానికి గురయ్యారు.పట్టణంలో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా బాధితులకు న్యాయం చేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.



నేడు సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

- హాజరుకానున్న సినీనటి రాశిఖన్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్ లో హనుమాన్ పేట వద్ద నూతనంగా సిఎంఆర్ షాపింగ్ మాల్ ఆదివారం ప్రారంభం కానుంది. సినీనటి రాశి ఖన్నా చేతుల మీదుగా ఉదయం 9:58గంటలకు ప్రారంభం కానుంది దీనికి గాను స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, స్థానిక కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి శ్యామ్ హాజరుకానున్నారు. షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. సినీనటి చూసేందుకు మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలిరానున్నారు.

అభివృద్ధిపై ప్రజలకు అపోహలు వద్దు

- ప్రభుత్వ విప్ సునీతమహేందర్‌రెడ్డి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



అభివృద్ధిపై ప్రజలకు అపోహలు వద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడిసునీత మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో మూడు కోట్లతో ఆలేరు పురపాలక సంఘం నూతన భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళిత బంధు, బీసీ బందు లబ్ధిదారుల ఎంపికలో అపోహలు వద్దన్నారు. ఆర్థికంగా రాష్ట్రం కష్టాల్లో ఉందన్నారు.ఎమ్మెల్యేగా ప్రతి పనిలో జోక్యం చేసుకుంటూ ఆలేరు పట్టణ అభివృద్ధి కొరకు పాటుపడుతున్నానన్నారు. మున్సిపల్ కార్యాలయం నిర్మాణ పనులు జరగవని అనేక అపోహలు ఉండేవన్నారు. రాజకీయాలు చేయవద్దని అభివృద్ధి కలిసి రావాలని ప్రతిపక్షాలకు సూచించారు. ఆలేరు కమ్యూనిస్టుల గడ్డ అని ,ఇది పోరాటాలకు అడ్డా అని చెప్పారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో రాజకీయం చేశారన్నారు. పైరవీలకు తావు లేదన్నారు. మున్సిపల్ చైర్మెన్‌వస్పరి శంకరయ్య మాట్లాడుతూ పనిచేసే వారికే , చులకన చేసే రోజులని, కాసే చెట్టుకే రాళ్ల దెబ్బలని, నేను వీకలాంగుడినని హేలానా చేశారని, పనితోనే సమాధానం చెబుతామన్నారు. గతంలో బహదూర్ పేట సర్పంచిగా పనిచేసినప్పుడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఉత్తమ సర్పంచ్ అవార్డు తీసుకున్న సంగతి గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఆలేరు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మోత్కుపల్లి. జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మన్, పోరెడ్డి. శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మొరిగాడి. మాధవి వెంకటేష్,మాజీ జెడ్పీటిసి, బోట్ల. పరమేశ్వర్, మార్కెట్ డైరెక్టర్లు, పాషికంటి. శ్రీనివాస్,పత్తి. వెంకటేష్, జిల్లా,ఆర్టిఏ సభ్యులు,పంతం. కృష్ణ, గొర్ల కాపర్ల సంఘం ,డైరెక్టర్ జల్లి. నరసింహులు, వార్డు కౌన్సిలర్లు సి హెచ్ ,సునీత, ఎ. దయమని, బెతి.రాములు, గుత్త. సమంతా రెడ్డి,సంగు.భూపతి,దాశీ. నాగలక్ష్మి సంతోష్,మోర్తాల. సునీత. రమణారెడ్డి, జూకంటి. శ్రీకాంత్, కౌన్సిల్ సభ్యులు సీస.రాజేష్ ,ఎం డి. రియాజ్ , బింగి.లత రవి , బీఆర్ఎస్ కార్యకర్తలు వస్పరి. శివకుమార్, జూకంటి. ఉప్పలయ్య, దయ్యాల. సంపత్ , బిజన. బాలరాజు , మహేందర్ , బాలకిషన్ , కటకం.మల్లేష్, సంతోష్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేర్చాలని ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మె శనివారం ఆరవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు ఫిక్స్ వేతనం 18 వేలు నిర్ణయించాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిటిస్ డిమాండ్స్ నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలో అనేక పోరాటాలు చేశారని, కలెక్టర్, డీఎంహెచ్ఓ ఆఫీసుల ముందు అనేకసార్లు ధర్నాలు చేశారన్నారు. ఆశా వర్కర్లకు పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాద బీమా, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా, ఐదు లక్షలు రూపాయలు ఆశాలకు రిటైర్మెంట్ బెన్ఫి ట్స్ ఇవ్వాలన్నారు. అర్హులైన ఆశాలను ఏఎన్ఎంలుగా పదోన్నతి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశాల జీతాలు పెంచకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, రమేష్, మాధవరెడ్డి, ,ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి స్వర్ణ, ఎస్కే తాహెరా, మంగతాయ్, నాగలక్ష్మి, జ్యోతి, రాజేశ్వరి, గోపిక, సరిత, రజిత ,సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

కరెంటు కోతలను నివారించాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి డిమాండ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

కరెంటు కోతలను నివారించాలని మాజీ ఎమ్మెల్యే చూడకండి రంగారెడ్డి కోరారు శనివారం విద్యుత్ శాఖ డీఈ వెంకటేశ్వర్లు ను కలిసి సమస్యలు వివరించారు. కరెంటు కోతలు లేకుండా నిరంతరం కరెంటు అందిస్తున్నామని ప్రభుత్వం అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని పేర్కొన్నారు. ముఖ్యంగా పంట పొలాలకు 24 గంటల కరెంటు అందడం లేదని దాని ఫలితంగా పంట పొలాలు నీళ్ల అందగా ఎండిపోతున్నాయన్నారు. బోర్లు బావులు కింద రైతులు పంటలు సాగు చేసుకున్నారని ఉచిత నిరంతర విద్యుత్ అందిస్తున్నామని చెప్పినప్పటికీ క్షేత్రస్థాయిలో కనీసం 12 గంటలు కూడా కరెంటు రావడం లేదన్నారు. కేవలం ఉదయం 6 గంటలు రాత్రి ఆరు గంటలు మాత్రమే కరెంటు ఇస్తున్నారని అడపాదడపా కరెంటు వచ్చి పోవడం వల్ల పంట పొలాలు కు నీళ్ల అందడం లేదన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో కరెంటు కోతలు తీవ్రంగా ఉన్నాయని లో వోల్టేజి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కరెంటు కోతను నివారించి నిరంతరంగా కరెంటు అందించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రైతులను ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, వరలక్ష్మి, పాల్వాయి రామ్ రెడ్డి, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

కక్కిరేణి రోడ్డును ఎప్పుడు పూర్తి చేస్తారు

- కక్కిరేణి గ్రామ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి
- రైతులు వరి కోతలకు సిద్ధమవుతున్నారు అధికారులు సిద్ధంగా ఉండాలి
- ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి

నవతెలంగాణ- రామన్నపేట



మండల కేంద్రం నుండి కక్కిరేణి గ్రామం రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, ప్రతిసారి చెప్పొద్దని, వినడానికి బాధగా ఉందని, అధ్వాన స్థితికి చేరిన ఈ రోడ్డును ఎప్పుడు నిర్మిస్తారో చెప్పాలని కక్కిరేణి గ్రామ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి మండల సర్వసభ్య సమావేశంలో అధికారులను అసహనంతో ప్రశ్నించారు. శనివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కన్నబోయిన జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఏ ఈ రాజశేఖర్ మాట్లాడుతూ మండలంలో పాలు రోడ్లు మంజూరయ్యాయని, కక్కిరేణి గ్రామం రోడ్డు కూడా మంజూరు అయిందనగానే సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. 11సార్లు టెండర్ పిలిచామని ఏ ఒక కాంట్రాక్టర్ ముందుకు రావడంలేదని ఏఈ సందర్భంగా సభ దృష్టికి తెచ్చారు. బిల్లులు రావడంలేదని ఉద్దేశంతోనే కాంట్రాక్టర్లు పనులు చేయడం లేదని ఈ సందర్భంగా పలువురు సభ్యులు సభలో ప్రస్తావించారు. మిషన్ భగీరథ మంచినీళ్లు రావడంలేదని లక్ష్మాపురం సర్పంచ్ ఉప్పు ప్రకాష్, ఏఎంసీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, ఎంపీటీసీ గొరిగే నరసింహ సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీపీ జ్యోతి, జడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్ మాట్లాడుతూ వరి కోతలు పక్షం, నెల రోజుల్లో మొదలవుతాయని అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, పి ఎస్ సి ఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, గాదె పారిజాత, గోగు పద్మ, సర్పంచులు గుత్త నరసింహారెడ్డి, కడమంచి సంధ్య, రేఖ యాదయ్య, బందుల యాదయ్య, పి ఆర్ ఏ ఈ గాలయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంత్ రెడ్డి, ట్రాన్స్కో ఏ ఈ నరసింహ, డాక్టర్ వీరన్న, డాక్టర్ శాంతి బాబు, ఏపీవో వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సమన్యాయం ,సత్వర న్యాయం లోక్ అదాలత్ ధ్యేయం

- రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ జస్టిస్ పి.సామ్ కోషి

నవతెలంగాణ-భువనగిరి




సమన్యాయం సత్వర న్యాయం అందించడమే లోక్‌అదాలత్ ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తి ,తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గౌరవ జస్టిస్ పి. సామ్ కోషి అన్నారు. శనివారం భువనగిరి జిల్లా కోర్టు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా భువనగిరి జిల్లా కోర్టు లో యన మాట్లాడారు. జిల్లాలోని న్యాయమూర్తులు, ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులతో న్యాయవాద ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ముఖాముఖీఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జాతీయ లోక్ ఆదాలత్ లను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. వివిధ కోర్టులలో ఉన్నటువంటి పెండింగ్ సివిల్, క్రిమినల్ ,ప్రి లిటిగెషన్ కేసులను సత్వరంగా పరిష్కరించి తద్వారా కక్షిదారులు వారి సమయాన్ని డబ్బును ఆదా అవతుందన్నారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు రాజేష్ చంద్ర, పలువురు న్యాయమూర్తులు మాట్లాడుతూ వివాదాల పరిష్కారాల కోసం మధ్య వర్తిత్వం ఒక ఉత్తమ వేదిక అని అందుకోసం అందరూ కృషిచేయాలన్నారు. సెప్టెంబర్ నెల 9న జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో అధిక కేసులు పరిష్కారమయ్యాయని, దక్షిణ భారత దేశంలో తెలంగాణ రెండవ స్థానాన్ని సాధించిందని తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ మెంబర్ సెక్రెటరీ ఎస్.గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ న్యాయ సేవా అధికార సంస్థ చట్టం ప్రజలకు చేరువలో ఉండి అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం, న్యాయవిజ్ఞానం అందిస్తుం దన్నారు. అంతకుముందు భువనగిరి కోర్టు ప్రాంగణంలో మొక్కను నాటారు. భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. మురళి మోహన్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె. దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. కవిత,వర్చువల్ విధానం ద్వారా రామన్నపేట న్యాయమూర్తులు ప్రదీప్, చందన, ఆలేరు న్యాయమూర్తి సుమలత, చౌటుప్పల్ న్యాయమూర్తి మహతి వైష్ణవి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు రాజేష్ చంద్ర, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, పిఎస్.సత్యనారాయణ, ప్రభుత్వ న్యాయవాదులు కేశవరెడ్డి, బాబురావు, న్యాయవాదుల సంఘం కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, న్యాయవాదులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ నాగార్జున, పాల్గొన్నారు.

వట్టెపై అక్రమ కేసులు బనాయించడం అన్యాయం

- బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన 13వ వార్డ్ కౌన్సిలర్ రేణుక

నవతెలంగాణ-సూర్యాపేట



ఉమ్మడి నల్లగొండ డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్యయాదవ్‌పై అక్రమ కేసులు బనాయించడం అన్యాయమని అందుకు నిరసనగా బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్టు13 వ వార్డ్ కౌన్సిలర్ వట్టెరేణుక పేర్కొన్నారు. శనివారం స్థానిక గాంధీనగర్‌లోని జానయ్య యాదవ్ నివాసంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు.బహుజన కులాల అభ్యర్థిగా వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని జానయ్య ప్రకటించడంతో తట్టుకోలేక విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి కక్ష గట్టి 70కిపైగా అక్రమకేసులు మోపి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పార్టీలో అణిచివేత ధోరణి పెరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా పార్టీ పరంగా జరిగే సమావేశాలకు సమాచారం అందడం లేదని బీఆర్ఎస్ పార్టీలో ఇమడలేకనే ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు.బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినవారిలో మాజీ ఎంపీపీ భూక్యాకాంత, మాజీ ఎంపీటీసీ ముక్కాల పద్మ ఎల్కారం మాజీ సర్పంచ్ మోదాల సైదమ్మ, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు మహ్మద్ చాంద్‌పాషా, సూర్యాపేట మండల బీసీ సెల్ అధ్యక్షులు కుంభం వెంకన్న యాదవ్, పెన్‌పహాడ్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఆవుల అంజయ్య, పిల్లలమర్రి శివాలయం మాజీ చైర్మన్ వల్లాల సైదులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు లింగాల సైదులు, దురాజ్‌పల్లి పెద్దగట్టు మాజీ డైరెక్టర్ చింతకాయల జానయ్య, వీరితోపాటు గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు ఉన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

వార్డులోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నందికొండ మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్‌నాయక్ అన్నారు.నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డులో ఎక్ తారిఖ్ ఏక్ గంటే ఏక్ సాత్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.తదనంతరం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది,పారిశుధ్య కార్మికులు,వార్డు సభ్యులు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మధ్యాహ్నభోజన కార్మికుల సమ్మె

నవతెలంగాణ-డిండి

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం డిండి మండల ఎంపీడీవో కార్యాలయం ముందు 11 రోజులుగా మధ్యాహ్నం భోజన కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిండి మండల అధ్యక్షులు బుశిపాక లింగమయ్య, ఆ సంఘం నాయకులు బలమురి లక్ష్మయ్య, సిగ అలివేలు, లక్ష్మీ, బుశిపాక సునంద, అలివేలు, కళమ్మ, రేనయ్య ,ఈశ్వరమ్మ, బాబు, తస్లీమ్, రాములమ్మ, జంగాచారి, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలను విస్తరించండి

నవతెలంగాణ-నకిరేకల్

లయన్స్, నవ్య లయన్స్, సెంటినియల్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలను విస్తరించాలని లయన్స్ క్లబ్ చైర్‌పర్సన్ రావిరాల అశోక్ సూచించారు. శనివారం పట్టణ శివారులోని వృద్ధాశ్రమంలో లయన్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది నిర్వహించాల్సిన కార్యక్రమాలు పేదలకు ఉపయోగపడే విధంగా విస్తరించాలన్నారు. లయన్స్ క్లబ్ లో సభ్యుల సంఖ్యను పెంచి క్లబ్ ఉన్నతికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, కోశాధికారి వరాకాంతం నారాయణరెడ్డి, సెంటినీయల్ అధ్యక్షుడు వంటపాక సోమేశ్, కోశాధికారి కందాల ప్రేమ నాథరెడ్డి, నవ్య అధ్యక్షురాలు కందాల శోభారెడ్డి, ప్రధాన కార్యదర్శి నెమరుగొమ్ముల రమాదేవి, లయన్స్ క్లబ్ శాలిగౌరారం కార్యదర్శి బచ్చు ఆంజనేయులు, డిస్ట్రిక్ కమిటీ చైర్మన్ లు బొల్లం శోభా కృష్ణమూర్తి, రామ్మోహన్, లైన్స్ క్లబ్ నకిరేకల్ ఉపాధ్యక్షుడు నెమరు గొమ్ముల సూర్యచంద్రరావు పాల్గొన్నారు.

పలు భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్ పల్లి మండల కేంద్రంలో రూ. 30 లక్షలతో నిర్మించనున్న పద్మశాలి భవన నిర్మాణ పనులకు, రూ. 25 లక్షలతో నిర్మించనున్న ఎస్సి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు, రూ. 15 లక్షలతో నిర్మించనున్న ఆర్ఎంపి యూనియన్ బిల్డింగ్ నిర్మాణ పనులకు, రూ. 10 లక్షలతో నిర్మించనున్న వడ్డెర కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన. చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు. పాల్గొన్నారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ముగింపు ఉత్సవాలు

నవతెలంగాణ-చిట్యాల

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ముగింపు ఉత్సవాలలో భాగంగా తపాలా శాఖ వారు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలకు గుర్తుగా దేశవ్యాప్తంగా "మేరీ మాటి మేరా దేశ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆ శాఖ ఉమ్మడి నల్గొండ జిల్లా సూపరింటెండెంట్ కె.రఘునాథ స్వామి పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివారం నాడు పేరేపల్లి, ఏపూరు, గుండ్రాంపల్లి గ్రామాల్లో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సమరయోధుల కుటుంబాలను సందర్శించి, వారు నివసించిన ప్రదేశాలలోని మట్టిని వారి వారసుల నుండి సేకరించారు. ఈ మట్టిని ఢిల్లీ లో ఏర్పాటు చేయబోయే అమృత వాటిక కోసం పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయా గ్రామ సర్పంచులు రత్నం పుష్పనర్సింహ్మా మాధవి మల్లేష్, ఎంపిటిసి పద్మకుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా దేశానికి స్వాతంత్రం సిద్ధించడంలో ముఖ్య పాత్ర పోషించిన అమరవీరుల సేవలను గుర్తుచేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తపాలా ఇన్స్పెక్టర్ సిహెచ్ రవి, పాఠశాల హెడ్ మాస్టార్లు అంజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, స్థానిక బ్రాంచ్ పోస్టుమాస్టర్లు హరీష్ కుమార్, రవీందర్, చందన, వాణి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

తొలి తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

- అక్టోబర్ 3న ఇందిరాపార్క్ వద్ద ధర్నా

నవతెలంగాణ-హుజూర్‌నగర్

1969 నాటి తొలి దేశ ఉద్యమకారులను గుర్తించి వారి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి విశ్వేశ్వరరావు, నాయకులు సీహెచ్.నర్సయ్య, ముత్తునేని వెంకటేశ్వరరావు అన్నారు.శనివారం స్థానిక వర్తక సంఘం భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రభుత్వం 9ఏండ్ల గడుస్తున్నప్పటికీ తమ సమస్యలేవీ పరిష్కారం కాలేదన్నారు.తమ సమస్యల గురించి పలుమార్లు ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసిన సరైన



స్పందన లేదన్నారు.అక్టోబర్3న సుమారు 600 మందితో ఇందిరాపార్కు వద్ద ధర్నా చేసి మంత్రులకు ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తామని తెలియజేశారు.అర్హులైన ఉద్యమ కారులకు రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని, అదేవిధంగా హెల్త్‌కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, బస్‌పాసుల నివారణ, ఇతర సమస్యలను పరిష్కరి ంచాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు పోతుగంటి గురునాథం పారేపల్లి నర్సింహారావు,ె క.శేషగిరి, జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, విశ్వేశ్వ రరావు, వేముల వెంకటేశ్వర్లు, భూపతి గౌరీశంకర్, పి.కోటిరెడ్డి, కామిశెట్టి నందయ్య, నాగేశ్వర్‌రావు, పెండ్యాల నాగేశ్వర్‌రావు, భాగ్యరెడ్డి, మోహన్‌రావు ,పొనుగుపాటి వెంకటేశ్వర్లు, కత్రం సీతారాంరెడ్డి, పి.సత్యనారాయణ, పి.వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.



ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తనయుని జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ ఉద్యమకారులు తాడోజు వాణి శ్రీకాంత్‌రాజు ముద్దుల తనయుడు అహన్‌రాజ్ పుట్టినరోజు సందర్భంగా మండల ఆరాధ్య ఫౌండేషన్ కమిటీ ఆధ్వర్యంలో తిరుమలగిరి మండలకేంద్రంలో వద్ద కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ మండల ముఖ్య సభ్యులు బెడదా కరుణాకర్ , నియోజకవర్గ నాయకులు గుగులోతు జయపాల్ నాయక్, మండల సభ్యులు లావుడ్య వెంకన్న, జైపాల్, కళ్యాణ్‌నాయక్, రాజేష్, సుమన్‌నాయక్, రమేష్, రాజు, వెంకన్న, బానోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు..

వేముల వీరేశం మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-చిట్యాల

నకెరెకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం బారీ మెజారిటీ తో గెలవాలని చిట్యాల మండలం వేంబాయి గ్రామంలో గ్రామ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ అద్దెల లింగారెడ్డి ఆధ్వర్యంలో వేంబాయి గ్రామంలోని కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ,101 కొబ్బరికాయ కొట్టడం జరిగింది చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి ఇప్పటివరకు నకిరేకల్ కు పట్టిన శని వదలాలని మళ్లీ నకిరేకల్లు ప్రజలకు మంచి రోజులు రావాలంటే గ్రామ ప్రజలందరూ కూడా కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన వేముల వీరేశం ను భారీ మెజార్టీతో గెలిపించుకొని మన ఊరుని, నకిరేకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని వారు పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పొనుగోటి పాండు రావు గారు బోడిగె ప్రసాద్ అద్దెల నవీన్ రెడ్డి రూపని ఎంకన్న కొంపెల్లి భాస్కర్ గుణగంటి వెంకన్న గోపిడీ దామోదర్ రెడ్డి మోటెలింగయ్య ఉయ్యాల కోటయ్య ఉయ్యాల బుచ్చయ్య అదే ముత్తయ్య సిద్ధగోని వెంకన్న నక్క యాదయ్య ఆదే నరసింహ ఎన్న భిక్షం రెడ్డి జేజాల నర్సిరెడ్డి ఓర్సు జనార్ధన్ సిద్ధగోని బిక్షపతి ఓర్సు నరేష్ మోటే రాజు నక్క ప్రశాంత్ అంతటి గణేష్ వంగాల శివకృష్ణ అద్దెల సుమన్ రెడ్డి పానుగుల్లా సురేష్ ఆదే లింగస్వామి పాణుగుల శంకర్ మాధగోని సాయికుమార్ గౌడ్ తదితరులు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీలో రిసోర్స్‌పర్సన్‌గా పని చేస్తున్న ఆర్పీలందరికీ గౌరవ వేతనం రెండువేల రూపాయలు పెంచినందుకుగాను తిరుమలగిరి మున్సిపాలిటీ ఆర్పీ యూనియన్ సభ్యులందరూ శనివారం సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, దూపటి రవి, సందీప్ నేత, యాకుబ్‌నాయక్ మరియు యూనియన్ అధ్యక్షురాలు నిర్మల పద్మ, ప్రధాన కార్యదర్శి విమల, ఆర్పీలు మాణిక్యమ్మ, విజయ, జ్యోతి, రమా లక్ష్మీ, నాగేంద్ర, సుకన్య, కవిత, స్వప్న, రేణుక, ఆర్‌పీ వనజ, బీఆర్ఎస్ నాయకులు పూర్ణచందర్,సభ్యులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గౌరవం

నవతెలంగాణ-కోదాడరూరల్

అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులకు సమాజంలో గౌరవ, మర్యాదలు అన్నివేళలా ఉంటాయని గ్రామ సర్పంచ్ పాముల మస్తాన్ అన్నారు. శనివారం మండలపరిధిలోని రామలక్ష్మిపురం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న బడుగుల సైదులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందడం పట్ల ఉపాధ్యాయులు గ్రామస్తులు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. బడుగుల సైదులు పాఠశాలలో అంకితభావంతో పని చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు సమాజ చైతన్య కార్యక్రమాలు, పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఉపాధ్యాయులు



విద్యార్థులు అతిధులు సైదులును ఘనంగా సన్మానించారు.పాఠశాల హెచ్ఎం హనుమంతరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భీక్యతండా ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్త వరపు భాస్కరరావు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు వీరబాబు, పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ మేళ్లచెర్వు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ బెల్లంకొండ బ్రహ్మం, పీఏసీఎస్ ఉపాధ్యక్షులు కొప్పుల సుభాష్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ కొప్పుల శ్రీనివాసరెడ్డి, మాజీ లెఫ్ట్ కెనాల్ చైర్మెన్ కొప్పుల కోటిరెడ్డి, పాముల భాస్కర్, కొప్పుల సాగర్‌రెడ్డి, పాశం వెంకటేశ్వర్లు, అన్నెం అంజిరెడ్డి, వార్డు మెంబర్లు అన్నెం మోహన్‌రెడ్డి, సాగంరెడ్డి శంభురాణి, పాముల అమీను, పాముల మైసయ్య, చింత్రియాల లక్ష్మయ్య, అన్నం కోటిరెడ్డి, అంగన్వాడీ సిబ్బంది స్వరాజ్యం, పార్వతమ్మ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నేడే సత్యహరిశ్చంద్ర పద్యనాటకం డ్రామా

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

సూర్యాపేట జిల్లా జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్ సోదర సమేతంగా వారి తల్లిదండ్రులు గోపగాని శ్రీరాములుగౌడ్ వీరభద్రమ్మల జ్ఞాపకార్థం ఆదర్శ గ్రామం ఏపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆవరణలో నెమ్మికల్ గ్రామ కళాకారులచే సత్యహరిచంద్ర పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించనున్నట్టు జ్యోతి యువజన నాట్య కళామండలి నెమ్మికల్ గ్రామ కళాకారులు విలేకర్లతో శనివారం తెలిపారు.ఈ సమావేశంలో జ్యోతి యువజన నాట్యమండలి గౌరవ అధ్యక్షులు బెల్లంకొండ యాదగిరిగౌడ్, ప్రధాన కార్యదర్శి భాష్యంపల్లి యాదగిరిగౌడ్, కోశాధికారి నారాయణ, ఉపాధ్యక్షులు పందిరికృష్ణారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంపల సతీష్, సహాయ కార్యదర్శి అద్దంకి ఆశీర్వాదం, పేరం బాలస్వామి, ఎడవల్లి ముత్తయ్య , పాల్గొన్నారు.

పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు

నవతెలంగాణ-చండూరు

భవిష్యత్ తరాలకోసం విద్యుత్ ను పొదుపు చేయాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అధికారుల తీరు అందుకు విరుద్ధంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అందుకు ఉదాహరణనే చండూర్ మున్సిపాలిటీలో గత కొన్ని రోజులుగా పట్టపగలే వెలుగుతున్న విధిలైట్లు మున్సిపల్ కార్యాలయానికి అతి సమీపంలో ప్రధాన రహదారిపై ఉన్న హైమాస్క్ లైట్లు కొద్దీ రోజులుగా ఉదయం పూట కూడా వెలుగుతున్న అధికారులు పట్టించుకోకపోవటం అధికారుల నిర్లక్ష్యానికి ప్రతికా నిత్యం ఏదో ఒక కాలనిలో లైట్లు వెలుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్న ఈ విషయం మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకపోయినప్పటికీ అధికారులు పట్టించుకొకపోగా, వారి పర్యవేక్షణ లేకపోవటం వల్ల సిబ్బంది కూడా సరిగా పట్టించుకోవటం లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. వీధి



దీపాలు పగలు కూడా వెలుగుతుండటంతో ప్రజా ధనం వృధా అవుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పురపాలికల్లో వీధి లైట్లు, మోటార్లకు సంబంధించి ఇప్పటికే సుమారు రూ. 80 లక్షల వరకు విద్యుత్ అధికారులకు బకాయి ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇంత బకాయి పడ్డ మున్సిపల్ అధికారులు మాత్రం విద్యుత్ పొదుపుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పదించి తగిన చర్యలు తీసుకోని, విద్యుత్ ను పొదుపుచేయాలని ప్రజలు కోరుతున్నారు.